4th ANNIVERSARY CELEBRATIONS

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు




గలాటా భవన్‌గా మారిన గాంధీభవన్..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 23 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 356/ పేజీలు : 8 / వెల : రూ.5/-





## హరిత ఇంధన రంగంలో 'పెట్రోనాస్' పెట్టుబడులు

- దావోస్‌లో దిగ్గజ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు భేటీ
- రాష్ట్రానికి పెట్టుబడులతో రావాలని ఆహ్వానం
- ఏపీలో ఉన్న అనుకూలతలను వివరించిన సీఎం

**అమరావతి:** మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారులతో స్నేహపూర్వక విధానాలు, వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలతో ఆంధ్రప్రదేశ్ ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా మారిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ప్రపంచదేశాల ఆర్థిక సదస్సు (డబ్ల్యూఈఎఫ్) సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం.. మూడోరోజు యునీలీవర్, డీపీ వరల్డ్ గ్రూప్, పెట్రోలియం నేషనల్ బెర్హాద్ (పెట్రోనాస్), గూగుల్ క్లౌడ్, పెప్సీకో, ఆస్ట్రాజెనెకా సంస్థల అధిపతులతో సమావేశమయ్యారు. ప్రకృతి వ్యవసాయం, గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక విద్యుత్, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ఏర్పాటుకు రాష్ట్రం అనువైన ప్రాంతమని ప్రపంచ దేశాల పారిశ్రామిక వేత్తలకు వివరించారు. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ.. గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో పెట్టుబడుల ప్రతిపాదనలను


..2వ పేజీలో

# ప్యాకేజీకి గ్రీన్ సిగ్నల్..!!


## విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి స్పెషల్ ప్యాకేజ్.. కేంద్రం కీలక ప్రకటన

- ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యమున్న విశాఖ ఉక్కు కర్మాగారం..
- గత కొన్నేళ్లుగా నష్టాలను మూటగట్టుకుంటోంది
- కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్థిక ప్యాకేజీకి ఆమోదముద్ర వేసినట్లు తెలుస్తోంది

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల




కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ ప్యాకేజీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు చెప్పారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యమున్న విశాఖ ఉక్కు కర్మాగారం..గత కొన్నేళ్లుగా నష్టాలను మూటగట్టుకుంటోంది. వర్కింగ్ క్యాపిటల్ కోసం చేసిన అప్పుల భారం, తగినంత ముడిసరకు లేకపోవడం, కోర్టు ఎటాచ్‌మెంట్లు, ఇన్‌సాల్వెన్సీ ప్రొసీడింగ్స్ అందుకు కారణమని స్టీల్‌ప్లాంట్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఈ సమస్యలను పరిష్కరించడంతో పాటు భవిష్యత్తులో తలెత్తే కష్టాల నుంచి తప్పించడానికి ఒక సమగ్ర ప్రణాళికను తయారు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం.. ఇదివరకే పార్లమెంటు స్థాయీ సంఘానికి చెప్పింది. దానిపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఆ సంఘం.. పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో సిఫార్సు చేసింది. దాని ప్రకారమే



కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్థిక ప్యాకేజీకి ఆమోదముద్ర వేసినట్లు తెలుస్తోంది. ఏపీలో అధికారం చేపట్టిన రోజు నుంచి విశాఖ ఉక్కుపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిలతో చర్చలు జరిపారు.




### ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిపై

## ఏపీ సర్కార్ స్పెషల్ ఫోకస్

సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు వంటి మెగా ప్రాజెక్టులకు సీఆర్‌డీఏ త్వరలోనే శ్రీకారంచుట్టనుంది. ఈ క్రమంలో ఆయా ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ల నియామకానికి టెండర్లు ఆహ్వానించింది. ఇప్పటికే సచివాలయ టవర్లలో నీటి తోడివేత తుది దశకు చేరుకోవడంతో పీఎంసీలను నియమించనుంది..

ఏపీ రాజధాని అమరావతిలో కీలక పనులకు ముందడుగు పడింది. రుణం విషయంలో హడ్కో సానుకూలంగా స్పందించడంతో అమరావతి పనులు వేగవంతం అవుతాయన్నారు మంత్రి నారాయణ. ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిపై ఏపీ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే ఐదేళ్లుగా నిలిచిపోయిన అమరావతి నిర్మాణాన్ని తిరిగి ప్రారంభించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. దీనికి ప్రపంచ బ్యాంక్‌తో పాటు ఆసియా అభివృద్ధి బ్యాంకు, మరికొన్ని సంస్థలు కూడా రుణాలు ఇచ్చేందుకు ముందుకొస్తున్నాయి. ఈ క్రమంలో రాజధాని అమరావతికి సంబంధించిన రుణంపై హడ్కో కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని నిర్మాణానికి రూ.11 వేల కోట్లు

..2వ పేజీలో



## ఆనాటి నుంచే... అనుబంధం

### బిల్‌గేట్స్‌తో భేటీపై చంద్రబాబు సంతోషం

### హర్షం ప్రకటిస్తూ ఎక్స్‌లో పోస్టు

### 1995లో బిల్‌గేట్స్‌తో భేటీ అయిన చంద్రబాబు

'అప్పట్లో 1995లో ఐటీ... ఇప్పుడు 2025లో.. ఏఐ' అంటూ మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తో దావోస్‌లో సమావేశం అనంతరం చంద్రబాబు తన సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కృత్రిమ మేధ(ఏఐ) రంగంలో ఏపీని నాయకత్వ స్థానంలో నిలబెట్టేలా ఏఐ అభివృద్ధి, పరిశోధనకు సహకారం అందించాలని బిల్‌గేట్స్‌ను చంద్రబాబు కోరారు. 1995లో తాను ఏపీ సీఎంగా తొలిసారి బాధ్యతలు చేపట్టినప్పుడు... రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి చేసిన కృషిలో భాగంగా హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం ఏర్పాటుకు బిల్‌గేట్స్‌ను చంద్రబాబు ఒప్పించారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం కలవరిస్తున్న ఏఐ రంగంలో బిల్‌గేట్స్ సహకారం కోసం విజ్ఞప్తి చేశారు. ఈ రెండు అంశాల్నీ చంద్రబాబు తన పోస్టులో ప్రస్తావించారు. బిల్‌గేట్స్‌తో మరోసారి సమావేశం కావడం చాలా ఆనందాన్ని కలిగించిందన్నారు.

**ఏపీ అద్భుత అవకాశాల్ని వివరించా...** సాంకేతిక పరిజ్ఞానంలో తాజా పురోగతి, ఏపీలో ఉన్న అద్భుత అవకాశాల గురించి గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌తో

..2వ పేజీలో

# నాడు ఐటీ.. నేడు ఏఐ

## కృత్రిమ మేధలో ఏపీని అగ్రస్థానంలో నిలుపుదాం

- సాంకేతికత అభివృద్ధి, పరిశోధనల్లో సహకరించండి
- బిల్‌గేట్స్‌ను కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో ఇరువురి భేటీ
- రాష్ట్రంలో హిందుస్థాన్ యునీలీవర్ రూ.330 కోట్ల పెట్టుబడులు



**అమరావతి :** మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న కృత్రిమ మేధ (ఏఐ) విశ్వవిద్యాలయం కోసం నియమించిన సలహామండలిలో భాగస్వాములు కావాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ (బీఎంజీఎఫ్) స్థాపకుడు బిల్‌గేట్స్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. సాంకేతిక పరిజ్ఞానం, విద్యలో ప్రపంచ పురోగతికి అనుగుణంగా ఏఐ పరిశోధన, అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే తమ ప్రధాన లక్ష్యమని సీఎం ఆయనతో చెప్పారు. రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ అండ్ డయాగ్నస్టిక్స్‌ను ఏర్పాటుచేయాలని సీఎం ప్రతిపాదించారు. 'అప్పట్లో 1995లో ఐటీ.. ఇప్పుడు 2025లో ఏఐ' అంటూ బిల్‌గేట్స్‌తో గత సమావేశాన్ని, ప్రస్తుత భేటీని పోలుస్తూ 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచదేశాల ఆర్థిక సదస్సు (డబ్ల్యూఈఎఫ్) మూడోరోజున బిల్ గేట్స్‌తో సీఎం సమావేశమయ్యారు. పలు అంశాలపై చర్చించారు. బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ అమలుచేస్తున్న హెల్త్ డ్యాష్ బోర్డులు, సామాజిక కార్యక్రమాలను రాష్ట్రంలోనూ నిర్వహించాలని కోరారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ... 'ఆరోగ్యం, విద్యా రంగాల్లో ఆవిష్కరణలకు రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా మార్చేందుకు సహకారం అందించాలని బిల్‌గేట్స్‌ను కోరాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్‌పై పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చించాం. రాష్ట్ర పురోగతిలో బీఎంజీఎఫ్ భాగస్వామి కావాలని అడిగాం. చాలాకాలం తర్వాత బిల్‌గేట్స్‌ను కలుసుకోవడం సంతోషాన్ని కలిగించింది' అని చెప్పారు. సాంకేతికతను వినియోగించుకోవడం, ఆవిష్కరణలపై దృష్టి పెట్టడంలో గేట్స్ అందరికీ స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబును మళ్లీ కలవడం ఆనందం కలిగించిందని.. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని బిల్‌గేట్స్ ఈ సందర్భంగా చెప్పారు.

..2వ పేజీలో

సూర్య



# నాడు ఐటీ.. నేడు ఏఐ

(మొదటిపేజి తరువాయి)

**దావోస్‌లో కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశానికి వచ్చిన ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడణవీస్, చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి**

**హిందుస్థాన్ యునీలీవర్‌కు ఆహ్వానం...** రాష్ట్రంలో పామాయిల్ పరిశ్రమ ఏర్పాటు ద్వారా రూ.330 కోట్ల పెట్టుబడులు పెట్టాలని హిందుస్థాన్ యునీలీవర్ భావిస్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలమన్నారు. ప్రపంచవ్యాప్తంగా వినియోగ వస్తువుల్ని విక్రయించే యునీలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో చంద్రబాబు సమావేశమయ్యారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ, హెూం కేర్ ఉత్పత్తుల తయారీకి రాష్ట్రం అనుకూలమని చెప్పారు. పెట్టుబడులతో ఏపీకి



రావాలని వారిని సీఎం ఆహ్వానించారు. ఫుడ్, హెూం కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యునీలీవర్... భారత్‌లో హిందుస్థాన్ యునీలీవర్ పేరుతో విక్రయాలు నిర్వహిస్తోంది.

**గ్రీన్‌ఎనర్జీ రంగంలో సహకరించాలి..** గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, సోలార్ ఉత్పత్తుల తయారీ వంటి రంగాల్లో గ్లోబల్ కంపెనీల పెట్టుబడులు రాష్ట్రానికి తరలివచ్చేలా సహకరించాలని వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్ హెడ్ రాబర్టో బోకాను సీఎం చంద్రబాబు కోరారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ సెంటర్, నైపుణ్యాభివృద్ధి సెంటర్ ఏర్పాటుకు డబ్ల్యూఈఎఫ్ సహకరించాలని అడిగారు.

## ఆనాటి నుంచే అనుబంధం

**(మొదటిపేజి తరువాయి)** ఆసక్తికర చర్చ జరిగినట్లు చంద్రబాబు తెలిపారు. 'నెక్ట్స్ పెట్రోకెమికల్ హబ్ నిర్మాణం' అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రపంచ పెట్రోకెమికల్ హబ్‌గా ఏపీకి ఉన్న సామర్థ్యాన్ని వివరించినట్లు చంద్రబాబు తెలిపారు. ఇప్పటికే విశాఖపట్నం, రామాయపట్నానికి అధికసంఖ్యలో పెట్టుబడులు వస్తున్నాయన్నారు. బహ్రెయిన్ పరిశ్రమలు, వాణిజ్య మంత్రి అబ్దుల్లా బిన్ అదేల్ ఫఖ్రో నేతృత్వంలోని 'బహ్రెయిన్ కింగ్‌డమ్ ప్రతినిధి బృందం'తో చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై పెప్సీకో సీఈవో(ఏఎంఈఎస్ఏ, ఇంటర్నేషనల్ బెవరేజెస్) యూజీన్ విల్లెంసెన్‌తో సీఎం చర్చలు జరిపారు.


**దావోస్‌లో టీం ఇండియా...** దావోస్‌లో బుధవారం కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌లతో కలిసి వేదిక పంచుకున్న చంద్రబాబు... 'టీం ఇండియా ఎట్ డబ్ల్యూఈఎఫ్' అని పోస్టు చేశారు. వారు ముగ్గురూ ఆహ్లాదకర వాతావరణంలో నవ్వులు చిందిస్తూ ముచ్చటించుకుంటున్న ఫొటోను దానికి జత చేశారు. గూగుల్‌క్లౌడ్ సీఈఓ, ఇతర ప్రతినిధులతో జరిపిన చర్చల గురించి ప్రస్తావిస్తూ... 'సాంకేతిక రంగంలో తాజా పురోగతి, నూతన ఆవిష్కరణలు, ఏపీలో ఉన్న అద్భుత అవకాశాల గురించి చర్చించాం. రాష్ట్రంలోని గొప్ప నైపుణ్యాలు కలిగిన యువతతో... సాంకేతిక రంగ భవిష్యత్తును పునర్నిర్వచిస్తాం' అని పేర్కొన్నారు.

## ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిపై ఏపీ సర్కార్ స్పెషల్ ఫోకస్

**(మొదటిపేజి తరువాయి)** విడుదల చేయాలని హడ్కో నిర్ణయించింది. ఈ మేరకు ముంబైలో జరిగిన హడ్కో బోర్డు సమావేశంలో నిర్ణయించినట్లు మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణానికి హడ్కో ద్వారా రూ.11 వేల కోట్ల రుణం కోసం తమ ప్రభుత్వం సంప్రదింపులు జరిపిందని మంత్రి గుర్తు చేశారు. ఈ సంప్రదింపులకు హడ్కో సానుకూలంగా స్పందించిందన్నారు. హడ్కో నిర్ణయంతో రాజధాని అమరావతి పనులు వేగవంతమవుతాయన్నారు. సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు వంటి మెగా ప్రాజెక్టులకు సీఆర్‌డీఏ త్వరలోనే శ్రీకారంచుట్టనుంది. ఈ క్రమంలో ఆయా ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ల నియామకానికి టెండర్లు ఆహ్వానించింది. ఇప్పటికే సచివాలయ టవర్లలో నీటి తోడివేత తుది దశకు చేరుకోవడంతో పీఎంసీలను నియమించనుంది. ఆయా ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి కీలక పనులు చేపట్టేందుకు ఈ పీఎంసీలు అంచనాలు రూపొందించనున్నాయి. వాటి ప్రకారం టెండర్లను నిర్వహించాల్సి ఉంటుంది. ఈ పనులకు కాంట్రాక్టు సంస్థలను ఎంపిక చేశాక క్షేత్రస్థాయిలో పనుల పర్యవేక్షణ బాధ్యతలన్నింటినీ కూడా పీఎంసీలే నిర్వహించాల్సి ఉంటుంది.

## ప్రస్తుతం ఇండియా బ్రాండ్‌దే అత్యంత కీలకమైన స్థానం: చంద్రబాబు

భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని.. ఇక నుంచి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం ఇండియా బ్రాండ్‌దే అత్యంత కీలకమైన స్థానమని చెప్పారు. దావోస్ పర్యనటలో భాగంగా భారత్ తరఫున నిర్వహించిన



మీడియా సమావేశంలో పలువురు కేంద్రమంత్రులు, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో దావోస్‌కి ఒకరిద్దరు సీఎంలు, కేంద్రమంత్రులు వచ్చేవారని.. చరిత్రలో మొదటిసారి భారత్ తరఫున అందరం కలిసి మాట్లాడుతున్నామని చెప్పారు. దేశంలో వివిధ పార్టీల నుంచి వచ్చినా.. దావోస్‌లో అందరం ఒక్కటేనన్నారు. ఏపీ సుస్థిరాభివృద్ధి చాలా కష్టపడాల్సి ఉందని తెలిపారు. భారత్ నుంచి దావోస్ సదస్సుకు హాజరవుతున్న వారిలో నేనే సీనియర్‌ని. 1997 నుంచి దావోస్‌కు వస్తున్నాను. గతంలో భారత్‌కు చాలా తక్కువ గుర్తింపు ఉండేది. ఇప్పుడు భారత్‌కు చాలా గొప్ప గుర్తింపు వచ్చింది. 2028 నాటికి భారత్‌కు ఇంక్రిమెంటల్ గ్రోత్ ఉంటుంది. ప్రపంచంలో ఇప్పుడు భారత్ అన్‌స్టాపబుల్. వికసిత్ భారత్–వృద్ధి రేటు అంతా కలిసి పనిచేస్తే సాధ్యమే. దావోస్‌లో వివిధ రాష్ట్రాలు పెట్టుబడుల కోసం పోటీ పడుతున్నాయి. కానీ, అంతా ఐక్యంగా దేశం కోసం కలిసి పనిచేస్తున్నాం. సీఎంలుగా వేర్వేరు పార్టీలకు చెందినా.. ప్రజల కోసం ఐక్యంగా ఆలోచిస్తాం. ఆరోగ్యం, వ్యవసాయం, మానవాభివృద్ధిలో డీప్ టెక్ లాంటి సాంకేతికత రావాలి"అని అన్నారు.

## నల్ల ద్రాక్ష.. ఆరోగ్య రక్ష


మిలమిలా మెరిసే నల్లద్రాక్ష ఆరోగ్యానికి ఎంతో మంచివన్నది తెలిసిందే. ఇవి పెద్ద వయసు వారికి చాలా మేలు చేస్తాయి. నల్లద్రాక్షలో రెస్వరట్రాల్, ఫ్లేవనాయిడ్స్, ఆంథోసయనిన్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలం. ఇవి రక్తం గడ్డకట్టడాన్ని నెమ్మదింప చేస్తాయి.

**హృదయం:** సమృద్ధిగా ఉండే విటమిన్ 'సి' రోగనిరోధక వ్యవస్థను బలంగా తయారు చేస్తుంది. ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ రక్త ప్రసరణను మెరుగు పరిచి హృదయ వ్యాధుల ముప్పును తగ్గిస్తాయి.

**అల్జీమర్స్ నివారణ:** రెస్వరట్రాల్ అల్జీమర్స్ వ్యాధి పురోగతిని తగ్గించగలదని పరిశోధనలు సూచిస్తున్నాయి. జ్ఞాపకశక్తిని, మెదడు పని తీరును మెరుగు పరుస్తుంది.

# హరిత ఇంధన రంగంలో 'పెట్రోనాస్' పెట్టుబడులు

**(మొదటిపేజి తరువాయి)** పరిశీలించాలని మలేసియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ సీఈఓ మహమ్మద్ తౌఫిక్‌ను చంద్రబాబు కోరారు. ఆ సంస్థ గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ మాలిక్యులస్ రంగాల్లో భారత్‌లో పెట్టుబడులు పెట్టే ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. 2030 నాటికి ఏడాదికి 5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా కాకినాడలోని గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ప్లాంట్‌లో రూ.13 వేల కోట్ల నుంచి రూ.15 వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలను పరిశీలిస్తోంది.




**డీపీ వరల్డ్ సెంట్రల్ ఏసియా, ఆఫ్రికా ఎండీ రిజ్వాన్ సుమర్‌తో చంద్రబాబు**

**విశాఖలో చిప్ తయారీ కేంద్రం నెలకొల్పండి**

విశాఖపట్నంలో చిప్‌ల తయారీ కేంద్రం ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం చంద్రబాబు.. క్లౌడ్ ప్రొవైడర్స్‌లో ప్రపంచంలో మూడో అతి పెద్ద సంస్థ అయిన గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌ను కోరారు. సంస్థ తన సర్వర్ సప్లై చైన్‌ను అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని సూచించారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో రాష్ట్రాన్ని ప్రధాన కేంద్రంగా ఎంచుకోవాలని, దీనికి పూర్తిగా సహకరిస్తామని కురియన్‌కు వివరించారు. గూగుల్ సంస్థ విశాఖలో తమ 'డేటా సిటీ' ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. కృత్రిమ మేధ (ఏఐ) వినియోగాన్ని అభివృద్ధి చేసేందుకు, రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి పెంపొందించడంలో సహకరించేందుకు ఒప్పందం చేసుకుంది.

**స్మార్ట్ కంటెయినర్ టెర్మినల్ ఏర్పాటు చేయండి...** రాష్ట్రంలో స్మార్ట్ కంటెయినర్ టెర్మినల్ ఏర్పాటు ప్రతిపాదనను పరిశీలించాలని కంటెయినర్ టెర్మినల్ రంగంలో ప్రపంచంలో గుర్తింపు పొందిన డీపీ వరల్డ్‌ను చంద్రబాబు కోరారు. ఆ సంస్థ సెంట్రల్ ఆసియా, ఆఫ్రికా ఎండీ రిజ్వాన్ సుమర్‌తో దావోస్‌లో చర్చలు జరిపారు. రాష్ట్రంలోని కాకినాడ, కృష్ణపట్నం, మూలపేటల్లో టెర్మినల్ ఏర్పాటుకు అవకాశం ఉందని సూచించారు. రాష్ట్రంలో కొత్తగా నిర్మాణంలో ఉన్న పోర్టులు, ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. దేశంలో డీపీ వరల్డ్ సంస్థ ఐదుచోట్ల కంటెయినర్ టెర్మినల్స్‌ను నిర్వహిస్తోంది. రాష్ట్రంలోనూ టెర్మినల్‌ను ఏర్పాటు చేస్తే అంతర్జాతీయ వాణిజ్యాభివృద్ధికి అవకాశం ఏర్పడుతుంది.

**పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజెస్ సీఈవో విల్లెంసెన్‌తో చంద్రబాబు**

**విశాఖలో పెప్సీకో గ్లోబల్ బిజినెస్ సెంటర్ ఏర్పాటు చేయండి**

పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజెస్ సంస్థ తన గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు విస్తరించాలని సీఎం చంద్రబాబు కోరారు. సీఈఓ యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహెూతో ఆయన దావోస్‌లో సమావేశమై చర్చలు జరిపారు. విశాఖలో పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చుని సీఎం సూచించారు. కుర్‌కురే తయారీ యూనిట్ ఏర్పాటుతో పాటు.. పెప్సీకో తమ సప్లై చైన్ ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చేలా రాష్ట్ర కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ (ఏపీసీఎన్ఎఫ్)తో భాగస్వామ్యం కావాలని సూచించారు.

**పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ సీఈవో మహ్మద్ తౌఫీక్‌తో సీఎం చంద్రబాబు**

**బహ్రెయిన్ పెట్టుబడులకు ఆహ్వానం**

**ముంతాలకత్ సీఈవో అబ్దుల్లాబిన్ ఖలీఫా అల్ ఖలిఫ్‌తో ముఖ్యమంత్రి**

పెట్టుబడులతో రాష్ట్రానికి వచ్చే పారిశ్రామికవేత్తలకు అవసరమైన అనుమతులు సులభతరం చేసినట్లు సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. బహ్రెయిన్ ప్రధాని కార్యాలయ ప్రతినిధి హమద్ అల్ మహమ్మద్, ముంతాలకత్ సీఈఓ షేక్ అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలిఫ్‌తో సీఎం దావోస్‌లో సమావేశమయ్యారు. బహ్రెయిన్ పరిశ్రమల శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ అదేల్ ఫఖ్రూ నేతృత్వంలో దావోస్ పర్యటనకు వచ్చిన బృందం సీఎంను కలిసింది. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీల గురించి చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రానికి పెట్టుబడులతో రావాలని ఆహ్వానించారు.

# అలలపై తేలుదాం.. వెన్నెల్లో విహరిద్దాం

**నదులు, జలాశయాల్లో రాత్రి వేళల్లోనూ బోట్లు**

**పర్యాటకులు ఉండేలా ఏర్పాట్లు**

**సౌకర్యాలు కల్పిస్తున్న యంత్రాంగం**

**రాష్ట్రంలో ఐదుచోట్ల ఈ సేవలు అందించేలా ప్రణాళికలు**

వెన్నెల రాత్రుల్లో కుటుంబసభ్యులతో కలిసి బోటు షికారు చేయాలని ఉందా..! అలల ఊయలపై తేలియాడుతూ కలల వీధుల్లో విహరించాలనుకుంటున్నారా..విందును ఆస్వాదిస్తూ.. అయినవారితో ఆహ్లాదం పంచుకోవాలనుందా..

**అమరావతి** : కోనసీమ జిల్లా దిండిలో నడుపుతున్న బోటు వెన్నెల రాత్రుల్లో కుటుంబసభ్యులతో కలిసి బోటు షికారు చేయాలని ఉందా..! అలల ఊయలపై తేలియాడుతూ కలల వీధుల్లో విహరించాలనుకుంటున్నారా..

**విందును ఆస్వాదిస్తూ.. అయినవారితో ఆహ్లాదం పంచుకోవాలనుందా..** అయితే.. మీ కోసమే ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ తీసుకుంటోంది. కేరళలోని అలెప్పీలో బోటు షికారు మాదిరిగా సౌకర్యాలు కల్పించేందుకు కంకణం కట్టుకుంది. రాష్ట్రంలోని పలు నదులు, తీరప్రాంతాల్లో సకల సౌకర్యాలతో పర్యాటక బోట్లు సిద్ధం చేస్తోంది. ప్రైవేటు రంగంలో వీటిని ప్రోత్సహిస్తోంది. ఫలితంగా పర్యాటకరంగానికి నూతనోత్సాహం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోంది. బోట్లు తిప్పేందుకు ముందుకొచ్చేవారి కోసం రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లనూ ఆహ్వానించింది. పొడవైన తీర ప్రాంతం రాష్ట్రానికి గొప్ప వరం. గోదావరి, కృష్ణా, పెన్నా, నాగావళి, వంశధార సహా సుమారు 25 నదులు రాష్ట్రంలో ఉన్నాయి. వీటిని వినియోగించుకుని పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందులో భాగంగానే ఐదుచోట్ల సమస్త సదుపాయాలున్న బోట్లు నడపాలని నిర్ణయించింది. కోనసీమ జిల్లా దిండిలో ఇదివరకే రెండుబోట్లు ప్రారంభించింది. గోదావరి వశిష్ట పాయలో పగలు బోట్లు తిప్పి సాయంత్రం 6 గంటల తర్వాత హరిత రిసార్ట్ వద్ద నిలిపివేస్తోంది. ప్రస్తుతం ఒక్కబోటునే రాత్రి బసకు వినియోగిస్తున్నారు. రెండో బోటుకు మరమ్మతులు చేయాల్సి ఉంది. కొత్తగా ప్రవేశపెట్టే బోట్లలో కొన్నింటిని రాత్రి కూడా నడపాలని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్కో బోటులో రెండుగదులు ఉంటాయి. రెస్టారెంట్, వినోద కార్యక్రమాలూ ఉంటాయి. ఒకటి, రెండు రోజులపాటు బోటులోనే ప్రయాణించేలా అధికారులు సౌకర్యాలు కల్పించి, అందుకు తగినట్లు ప్యాకేజీలు రూపొందిస్తున్నారు.

**ఎక్కడెక్కడ అంటే..** విజయవాడ భవానీ ద్వీపం నుంచి కృష్ణా, గోదావరి పవిత్ర సంగమం వరకు కొత్తగా బోటు నడపనున్నారు. పర్యాటకులు మార్గమధ్యలో కొన్ని ప్రసిద్ధ ఆలయాలను సందర్శించొచ్చు. బెర్మ్ పార్కు నుంచి భవానీద్వీపం వరకు ప్రస్తుతం బోట్లు నడుపుతున్నారు. పాపికొండలకు వెళ్లే పర్యాటకులు ఒకటి, రెండు రోజులపాటు బోటులోనే ఉండేలా ఏర్పాట్లు చేయనున్నారు. గండిపోచమ్మ నుంచి పర్యాటకాభివృద్ధి సంస్థ ప్రస్తుతం ఒక బోటు నడుపుతోంది. కోనసీమ జిల్లాలో సముద్ర తీరప్రాంతం అంతర్వేది నుంచి బోటు నడపనున్నారు. పర్యాటకులు పగలు, రాత్రి బోటులోనే ఉండేలా ప్యాకేజీ రూపొందించనున్నారు. ప్రస్తుతానికి ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో బోట్లు నడుస్తున్నాయి. వైఎస్సార్ జిల్లాలో గండికోట అందాలను తిలకించేలా ఆధునిక బోటు ప్రవేశపెట్టారు. ఇందులో రాత్రి విడిది చేయొచ్చు. మైలవరం రిజర్వాయర్ నుంచి గండికోట కెనాల్ వరకు బోటు నడుపుతారు. ప్రస్తుతం ఇక్కడ రెండుబోట్లు ఉన్నాయి. వాటిలో సదుపాయాలు కల్పించాల్సి ఉంది. అల్లూరి జిల్లా చింతపల్లి మండలంలో తాజంగి జలాశయంలో బోటు నడపనున్నారు. లంబసింగి సందర్శనకు వచ్చే వారు తాజంగి జలాశయాన్ని సందర్శిస్తున్నారు.

## గలాటా భవన్‌గా మారిన గాంధీభవన్..

**కొట్టుకున్న యూత్ కాంగ్రెస్ నేతలు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా కార్తీక్‌ను ఇటీవలే అధిష్టానం నియమించింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి కార్తీక్ ప్రధాన అనుచరుడు. అతనికి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు భట్టి వర్గానికి చెందిన యూత్ కాంగ్రెస్ నేతలు..**

కాంగ్రెస్ పార్టీ అంటేనే అపరిమిత స్వేచ్ఛ, వర్గపోరు, కార్యకర్తల కుమ్ములాటలకు కేరాఫ్ అడ్రస్. జూనియర్ సీనియర్ అనే తేడా లేకుండా విమర్శలు కూడా ఆపార్టీలో సహజం.




సీనియర్లు మాటల వరకే ఉంటే జూనియర్లు ఏకంగా దాడులకు దిగుతుంటారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో యూత్ కాంగ్రెస్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మావేశం జరుగుతుండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఇరు వర్గాల యూత్ కాంగ్రెస్ నాయకులు కుమ్ములాటకు దిగారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. పదవుల విషయంలో గాంధీభవన్ ముందే యూత్ కాంగ్రెస్ నేతలు కొట్టుకున్నారు. ఇరువర్గాల కొట్లాటతో గాంధీభవన్ రణరంగంగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా కార్తీక్‌ను ఇటీవలే అధిష్టానం నియమించింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి కార్తీక్ ప్రధాన అనుచరుడు. అతనికి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు భట్టి వర్గానికి చెందిన యూత్ కాంగ్రెస్ నేతలు. కార్తీక్ ఏడాది క్రితం వరకూ బీఆర్ఎస్‌లో ఉన్నారనీ.. నిన్నగాక మొన్న పార్టీలోకి వచ్చిన వాళ్లకు పదవులు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. కార్తీక్ వయసు 37 సంవత్సరాలని యూత్ కాంగ్రెస్ పదవికి అనర్హులు అయినప్పటికీ పదవులు ఎలా కట్టబెట్టారని, తప్పుడు పత్రాలు సమర్పించి ఎన్నికల్లో గెలిచారంటూ అతనిపై పోటీ చేసిన సన్నీ ఆరోపించారు. కార్తీక్ ఎన్నిక చెల్లదంటూ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్యతో పాటు రాష్ట్ర నాయకత్వానికి భట్టి అనుచరులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే ఎన్నిక చెల్లదంటూ జిల్లా అధ్యక్షులు లెటర్ కూడా ఇచ్చారు. ఆ లెటర్ తీసుకుని రాష్ట్ర నాయకత్వం దగ్గర తేల్చుకునేందుకు భట్టి వర్గం వచ్చింది. మరోవైపు కార్తీక్ వర్గం కూడా అదే సమయంలో గాంధీభవన్‌కు రావడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. అయితే ఇది పెద్ద గొడవేమీ కాదనీ.. శాంతియుతంగా పరిష్కరించుకుంటామని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివచరణ్‌రెడ్డి అన్నారు. అంతర్గత తనిఖీల తర్వాతే యూత్ కాంగ్రెస్ ఎన్నికలు పూర్తి చేశామని ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటామని తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ సురభి ద్వివేది తెలిపారు. తాజా గొడవతో ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్న గాంధీభవన్ అంటే గొడవలకు కేరాఫ్ అడ్రస్ అనే నానుడిని యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు మరోసారి నిజం చేశారు.

## విద్యార్థులు కంప్యూటర్ విద్యపై
# పట్టు సాధించాలి

ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆలమూరు జనవరి 22 సూర్య న్యూస్ :** పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానంపై పట్టు సాధించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ ప్రభుత్వ హైస్కూల్ లో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ అధినేత కృష్ణ పాడిశెట్టి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,బండారు సంజీవ్ లతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ యాజమాన్యాన్ని అభినందిస్తూ రాష్ట్రం మొత్తం జరుగనున్న ఈ కార్యక్రమం మొదటగా ఆలమూరు నుండి ప్రారంభం కావడం ఆనందంగా ఉందన్నారు.అభివృద్ధి అంతా టెక్నాలజీ పైనే ఆధారపడి ఉందని అంచేత అందరూ కంప్యూటర్ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.నాడు చంద్రబాబు నాయుడు బీజం పోసిన హైటెక్ సిటీ నేడు హైదరాబాదును ప్రపంచ పటంలో నిలబెట్టిందని గుర్తు చేశారు.విభజిత రాష్ట్రంలో 2014 – 19 మధ్య కూడా విశాఖను సాఫ్ట్వేర్ రంగంలో అభివృద్ధి కృషి చేరని గుర్తు చేసి మరలా నేడు అధికారంలోకి రాగానే విశాఖను ఐటీ రంగంలో అభివృద్ధిపై దృష్టి పెట్టడం జరిగిందన్నారు.భవిష్యత్తు తరాలు అంతా సాంకేతిక పరిజ్ఞానంతో ముడిపడి ఉండటంతో ప్రభుత్వం కూడా అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేస్తోందని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్‌కు
# సిపిఎం వినతి పత్రం

**జగ్గయ్యపేట జనవరి22 సూర్య న్యూస్ :** మండలంలోని పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశా కు సీపీఎం మండల పార్టీ వినతి పత్రం ఇచ్చింది. షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను గ్రామానికి దూరంగా నివాసయోగ్యం కాని ప్రదేశంలో ఇచ్చారు.దీనితో ఆ ఇళ్ల స్థలాల్లోనికి ఇల్లు కట్టుకోవటానికి ఎవరు ముందుకు రాలేదు. కాబట్టి గ్రామ సమీపంలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. జగ్గయ్యపేట మండలంలోని త్రాగునీరులో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉండటం వలన కిడ్నీ, చర్మ, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని అందువల్ల కృష్ణ జలాలను శుద్ధిచేసి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు నీరును అందించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.మండలంలో సిమెంట్ మరియు కెమికల్ ఫ్యాక్టరీలు ఉండటం వలన గాలి కాలుష్యం మరియు భూగర్భ జలాలు రంగు మారుతున్నాయని దీనివల్ల ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని, షేర్ మొహమ్మద్ పేట ఆటోనగర్ లో ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్నటువంటి ఫార్మా కంపెనీలలో చట్ట ప్రకారం నడపడం లేదని అందువల్ల ఆ ఫ్యాక్టరీ నుండి వచ్చేటటువంటి కాలుష్యం వలన భూగర్భ జలాలు రంగు మారి అనేక రకాల అనారోగ్యాల బారిన ప్రజలు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆయా కంపెనీల పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.మండలంలోని రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో లేదని,దీనిని ఆసరా చేసుకొని దళారులు యూరియాను ఎక్కువ రేటుకు అమ్ముతున్నారని ప్రభుత్వం చొరవ తీసుకుని యూరియాను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని యూరియాను ఎక్కువ రేటుకు అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు, కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ మియా తదితరులు పాల్గొన్నారు.



## ఎస్.కే.పి.ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు
# జాబ్ మేళా కార్యక్రమం

**గుంతకల్లు జనవరి 22 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏ.పి.ఎస్.ఎస్.డి.సి) మరియు గుంతకల్లు ఎస్.కే.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) లోని జవహర్ నాలెడ్జ్ సెంటర్ (జె.కె.సి) అధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు గుంతకల్లు ఎస్.కే.పి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు 24-01-2025 వ తేదిన జాబ్ మేళ నిర్వహించడం జరుగుతుందనీ డా.ఎ. లక్ష్మయ్య తెలియజేశారు. రేపు అనగా 24వ తేదిన ఓలా, స్విఫ్ట్ సపోర్ట్, గ్రోవ్ ఎం. ఎన్.సి కంపెనీ ఈ.టి.సి ల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. పదవ తరగతి, ఐటిఐ, ఇంటర్, డిప్లమా, డిగ్రీ, బీటెక్ పూర్తి చేసిన 18 నుండి 44 సంవత్సరాల యువతి, యువకులు ఉన్నటువంటి వారు అర్హులని తెలిపారు. వీరికి నెలకు వేతనం రూ. 15000/- నుండి రూ. 25000/- వరకు జీతం ఉంటుంది. ఉద్యోగ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు ఆధార్ కార్డు, విద్యార్హత పత్రాలు తీసుకొని ఉదయం 10 గంటలకు హాజరు కావాలని తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ ఉద్యోగ మేళాకు హాజరయ్యి ఉపాధి పొందాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.లక్ష్మయ్య మరియు జేకేసి కో-ఆర్డినేటర్ డా.ఆర్.నాగరాజు తెలియచేశారు.ఈ ఇంటర్వ్యూకి హాజరయ్యేవారు ఈ క్రింది లింకులో రిజిస్టర్ చేసుకోగలరనీ తెలియచేశారు. https://naipunyam.ap.gov.in/ మరిన్ని వివరాలకు ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని తెలియజేశారు.





National Career Service

Andhra Pradesh State Skill Development Corporation
Department of Skill Development & Training
Government of Andhra Pradesh
JOBMELA – ANANTHAPURAMU Dist. DATED: 24-01-2025
Venue: SKP Govt Degree College, Ambedkar Nagar, Guntakal.

| S.NO | Company Name | Job Role | Qualification | Work Location | Salary | No. of Vacancies | Gender | Age Group |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | OLA | Service Technician | ITI/Diploma/ B-tech | Bangalore | RS.18,000/- to RS.25,000/- pm | 50 | Male | 18-28 |
| 2 | Swift Support | Line Supervisor, PDI | Diploma, ITI | Ammavari palli (Penukonda) | RS.15,000/- pm | 30 | Male/ Female | 18-44 |
| | | System Works | Degree/ Diploma | Ammavari palli (Penukonda) | RS.18,000/- pm +PF+ESI | 30 | Male/ Female | 18-44 |
| | | Quality Checking/Packing/ Dispatch | 10th | Ammavari palli (Penukonda) | RS.16,000/- pm +Accommodation Free | 30 | Male/ Female | 18-44 |
| 3 | Grow MNC Company | Customer Support | Inter, Degree | Bangalore | RS.15,000/- pm to RS.25,000/- pm | 40 | Male/ Female | 18-30 |

Register Here

SCAN ME

Admit Card Mandatory for Attending the Job Mela

For More Details Contact: Lokesh (8096763970)
The interview is on 24-01-2025 from 9:30 AM to 5:00 PM.
Please attend in formal dress with updated resumes and photocopies of your educational documents.

Website Link: http://naipunyam.ap.gov.in
Registration Link: https://naipunyam.ap.gov.in/user-registration

# తప్పు చేస్తే వెనుక వేసుకోని రావడమేనా...?

### ఒకరు హాజరైతే 70 మందికి ఆన్లైన్ అటెండెన్స్..!... పై అధికారులకు తప్పుడు సమాచారం..!

### వార్డెన్ ను వెనుకేసుకోవడంపై అనుమానాలు..!...జిల్లా కలెక్టర్ మద్దికేర వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు బ్యూరో జనవరి 22 సూర్య న్యూస్ :** ప్రభుత్వ నిధులను,విధులను దుర్వినియోగం చేసి ఒకరు హాజరైతే ఏకంగా 70 మంది హాజరైనట్లు ఆన్లైన్ అటెండెన్స్ వేసిన వార్డెన్ ను వేనుకేసుకోవడంలో రహస్య అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మద్దికేర ఏపీ మోడల్ వసతి గృహంలో , సంక్రాంతి పండుగ సెలవుల అనంతరం సోమవారం ప్రారంభం రోజు ఒకరు హాస్టల్ కు రాగా, 70 మంది హాజరైనట్లు ఆన్లైన్ అటెండెన్స్ వేశారు. ఈ విషయం సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో కథనం రావడంతో,జిల్లా అధికారులు విచారణకు మంగళవారం కర్నూల్ జిసిడిఓ ను మద్దికేరకు పంపగా, పొరపాటున వేసిందంట అని, లెటర్ రాయించుకొని, వెళ్లడం పలు అనుమానాలకు దారితీస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. బుధవారం కొందరు విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తే కూడా, అధికారులు తప్పును వెనకేసుకురావడం ఎవరెవరికి ఎంతెంత ముడుపులు ముడుతున్నాయి ..? ఎన్ని రోజుల నుండి ఎంత ప్రభుత్వ నిధులు స్వాహా జరిగింది..? అని విచారణలో తేల్చాల్సింది పోయి ఆ అధికారిని అలా వచ్చి... పొరపాటున ఒకరికి బదులు 70 మందికి హాజరు వేశారని వారు చెప్పిన మాటలు విని... వెళ్ళిపోవడం ఏమిటని కొందరు అంటున్నారు.దీన్నిబట్టి జిల్లా ఉన్నతాధికారులను విచారణ అధికారిని పక్కదోవ పట్టిస్తుందని తెలుస్తుందన్నారు. పై అధికారి ఏపిసి విషయం తెలియక తప్పు తప్పే అని కఠినమైన చర్యలు తీసుకుంటాం...?శోకాజు నోటీసులు ఇస్తాం...? కలెక్టర్ నివేదిక పంపి చర్యలు తీసుకుంటాం..? అనీ తెలిపారు. మద్దికేర ఏపీ మోడల్ బాలికల వసతి గృహంలో కొన్ని నెలల నుండి ఈ తతంగం జరుగుతుందని, పై అధికారులు దృష్టి సాదించాలని, కోరుతున్నారు.





**ఏపీసి శ్రీనివాసులు వివరణ :-** మద్దికేర ఏపీ మోడల్ బాలికల వసతి గృహంలో సోమవారం ఒక్క విద్యార్థి హాస్టల్ కి వస్తే 70 మంది వచ్చినట్లు ఆన్లైన్ అటెండెన్స్ వేశారు..ఏమిటని సూర్య న్యూస్ ప్రతినిధి ఏపీసి శ్రీనివాసులు వివరణ కోరగా తప్పు తప్పేనని, తప్పు చేసిన వారు ఒకరోజు రెండు రోజుల నుండి ఉద్యోగం చేయడం లేదు..దాదాపు 15 రోజుల నుండి ఉద్యోగం చేస్తుంది..దీన్నిబట్టి అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. పూర్తిస్థాయిలో నివేదికలు జిల్లా కలెక్టర్ కు పంపుతాం...! కలెక్టర్ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటాం అని వివరణ ఇచ్చారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కాంట్రాక్ట్.. ఔట్సోర్సింగ్ లో పనిచేస్తూ
## చనిపోయిన వారి ఇద్దరి కుటుంబాలకు చెక్కు పంపిణీ

**ధర్మవరం జనవరి 22 సూర్య న్యూస్ :** ధర్మవరం స్థానిక మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షల రూపాయలు కుటుంబానికి సద్వినియోగం చేసుకోవాలని. కార్మిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి మా వంతు సహకారం కార్మికులకు ఉంటుందని తెలిపారు. జే.వి రమణ సిఐటియు మండల కన్వీనర్.టి అయూబ్ ఖాన్.కో కన్వీనర్ మాట్లాడుతూ ధర్మవరం మున్సిపల్ ఇంజనీరింగ్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న శంకరయ్య/నారాయణరెడ్డి అనే కార్మికులు అనారోగ్య కారణాల వలన మరణించడం జరిగినదని.గతంలో సిఐటియు ఆధ్వర్యంలో 16 రోజుల సమ్మె కాలంలో సిఐటియు పోరాటాలలో భాగంగా కార్మికులకు రెండు లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేయడంతో కార్మికులకు ప్రభుత్వం ఈరోజు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ చేతులమీదుగా సిఐటియు ఆధ్వర్యంలో రెండు లక్షల రూపాయల చెక్కును అందజేయడం జరిగినదని.ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షల రూపాయల వలన కుటుంబానికి ఆసరాగా ఉంటుందని ముఖ్యంగా ఆ కుటుంబంలోని ఒక్కరికి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు గా అవకాశం ఇవ్వాలని.అదేవిధంగా సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని.%జు.వా.×%. హాస్పిటల్ సౌకర్యాన్ని. ధర్మవరంలో ఏర్పాటు చేయాలని.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమానమైన ఇవ్వాలని.జీవో నెంబర్ 36 ను అమలు చేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ %ణజు% వీరేష్, అసిస్టెంట్ ఇంజనీర్ కళావతి, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం నాయకులు ఓబుళపతి, లింగరాజు,జిల్లా అధ్యక్షులు బొగ్గు నాగరాజు,నాయకులు అనిల్ దస్తగిరి బాబు వరదరాజులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ నీళ్ళు రాక...
# మహిళల ఇక్కట్లు

**మహబూబాబాద్ జనవరి 22 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలోని గంగబజార్ కాలనీలో గత వారం రోజులుగా నీళ్లురాక అవస్థలు పడుతున్న ప్రజలు.మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో ఆడబిడ్డలు అరిగోస పడుతున్నారు. నీళ్లు రాక అష్టకష్టాలు పడుతున్నారు. బిందెడు నీళ్ల రాకముందే మిషన్ భగీరథ పంపులు ఆపేస్తున్నారని కాలనీ వాసులు వాపోతున్నారు. అదేంటి మాకు నీళ్ళు రోజు సరిగా రాలేదని అడిగితే ,మిషన్ భగీరథ అధికారులు స్పందించడం లేదని చెబుతున్నారు.తాగునీటి కోసం జనం అష్టకష్టాలు పడవలసిన దుస్థితి నెలకొంది. సంక్రాంతి పండుగ దగ్గర నుంచి మంచి నీళ్ళు రాకపోవడంతో ఆడబిడ్డలు నీళ్ల కోసం అష్ట కష్టాలు పడాల్సి వస్తుందని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగు నీటి కష్టాలు తీర్చాలని ప్రజలు వేడుకుంటున్నారు.



# యూరియా కొరత పై జేసీ దృష్టికి

**రెండవ పంటకు యూరియా కొరత లేకుండా చేస్తా :మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి**

**నంద్యాల టౌన్ జనవరి 22 సూర్య న్యూస్** నంద్యాల పార్లమెంటు పరిధిలో యూరియా కొరత సమస్యను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ దృష్టికి సీనియర్ న్యాయవాది,మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి కోరారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జేసీ నీ కలిసి యూరియా సమస్య,వేరు శనగ రైతుల సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు.జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ యూరియా,వేరు శనగ రైతుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల, గోస్పాడు,మహానంది,బండి ఆత్మకూరు,ఆళ్లగడ్డ,బనగానపల్లి,గడివేముల తదితర ప్రాంతాల్లో యూరియా కొరత అధికంగా ఉందన్నారు.కూటమి ప్రభుత్వం లో నేటికీ ఇబ్బందులు లేకపోవడం,సకాలంలో వర్షాలు పడటంతో రైతుల కళ్ళలో ఆనందం కనిపిస్తుందని అన్నారు.గత ప్రభుత్వ హయంలో వర్షాలు పడకపోవడంతో ఒక ఏడాది రైతులు పంటలు వేసుకోలేని పరిస్థితి ఎదురైందని అన్నారు.ఈ ఏడాది నీళ్లు పుష్కలంగా ఉండడంతో రైతన్నలు రెండవ పంటకు సిద్ధం అయ్యారని అన్నారు.రైతులు అధిక సంఖ్యలో రెండవ పంటకు సిద్ధం కావడంతో తగినంత యూరియా లేక ఇబ్బందులు పడుతుండడంతో జేసీ దృష్టికి తీసుకొని వెళ్లడంతో సానుకూలంగా స్పందించారన్నారు.కృష్ణ పట్నంలో 9 వేల టన్నుల యూరియా ఉండడంతో వ్యవసాయ అధికారులతో మాట్లాడి యూరియా ఇక్కడికి తెప్పించేందుకు ఒకే చెప్పారన్నారు.ప్రతి గ్రామంలో రైతులు యూరియా,డి.ఏ. పి కోసం ఇబ్బందులు పడకుండా ముందస్తుగానే యూరియా అధిక మొత్తంలో వచ్చేందుకు కృషిచేస్తున్నానని అన్నారు.కె. సి.కెనాల్,తెలుగు గంగ,బోర్ల క్రింద పంటలు సాగుచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.అనంతరం మార్క్ ఫెడ్ కార్యాలయం కు వెళ్లి అధికారి హరినాథ్ రెడ్డి తో మాట్లాడి రైతులకు యూరియా సమస్య లేకుండా ప్రతి గ్రామంలో రైతులకు యూరియా అందరికీ చేరే విధంగా చూడాలన్నారు.ఆయన వెంట రైతులు భూపాల్ రెడ్డి,గోవిందా రెడ్డి,సత్యం రెడ్డి,ఫరూఖ్,షఫీ ఉల్లా,మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డును ప్రారంభించిన
# ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్

**తుగ్గలి జనవరి22 సూర్య న్యూస్** మండల పరిధిలో ని కడమకుంట్ల గ్రామ పంచయితి పరిధిలోని గ్రామాలలో బుధవారం ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ గారు రూ 92 లక్షల తో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు హుస్సేనపురం గ్రామంలో రూ 45 లక్షలు తో ప్యాపిలి రోడ్డు నుండి హుసేనాపురం గ్రామంలో కి రూ 47 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించాడు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,బత్తిన వెంకటరాముడు, సర్పంచ్ హుస్సేన్ బి,మండల అధికారులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# వాడపల్లి వెంకన్నకు 1కోటి 47 లక్షల 50,000 ఆదాయం







**ఆత్రేయపురం జనవరి 22సూర్య న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి వెంకన్న ఆలయం హుండీలను బుధవారం లెక్కించారు.ఏడు వారాలు ఏడు ప్రదక్షిణాలు 7 శనివారాలు చేస్తే చాలు కోరిన కోర్కెల తీర్చే కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీలు లెక్కించగా 40 రోజులకు 1కోటి 47 లక్షల 48 వేల923 రూపాయలు ఆలయానికి వచ్చే భక్తులు కానుకల రూపంలో హుండీలో వేసి సమర్పించుకున్నట్లు బంగారం 19 గ్రాములు, 890 వెండి గ్రాములు ఆదాయం వచ్చినట్లు,ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ తెలిపారు. ఆలయ హుండి పర్యవేక్షణ దారులుగా, రాజమండ్రి ఆలయ అధికారి టి.వి.ఎస్.ఆర్ ప్రసాద్, అన్నవరం గ్రూపు దేవాలయం ఈవో ప్రసాద్ రాజు, గోపాలపురం గ్రూపు దేవాలయం ఈవో, బి కిరణ్, వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరు నరసింహారావు, ఉప సర్పంచ్ పోచిరాజు బాబురావు, అర్చక స్వాములు, ఆలయ అధికారులు, పోలీసులు, రావులపాలెం కెనరా బ్యాంక్, పాల్గొన్నారు.

సూర్య

గురువారం 23 జనవరి, 2025

### జనసేన గుర్తు గాజు గ్లాస్ ను శాశ్వత గుర్తుగా ప్రకటించడంతో

# హర్షం వ్యక్తం చేసిన జనసైనికులు

**జనసేన పార్టీకి ప్రాంతీయ పార్టీగా గుర్తింపు ప్రకటించిన కేంద్రాన్నికల సంఘం**

**హర్షం వ్యక్తం చేసిన జనసేన మండల ఇంచార్జ్ జిలకర గణేష్**

**పెద్దకడబురు జనవరి 22 సూర్య న్యూస్** జనసేన పార్టీ ని ప్రాంతీయ పార్టీగా గుర్తించి, పార్టీ గుర్తు గాజు గ్లాసులు శాశ్వత గుర్తుగా జనసేన పార్టీకి, కేంద్ర ఎన్నికల సంఘం



ప్రకటించడం పట్ల జనసేన మండల నాయకులు జిలకర గణేష్ హర్షం వ్యక్తం చేసి, అలాగే కేంద్ర ఎన్నికల సంఘానికి జనసేన పార్టీ తరపున, జన సైనికుల తరపున, వీర మహిళా తరపున ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు సమాజంలో మార్పు కోసం, అవినీతి నిర్మూలనకై, డబ్బు లేని రాజకీయం చేయాలని పలు ముఖ్య ఆశయాలతో 2014 మార్చి 14న జనసేన పార్టీని స్థాపించి దశాబ్ద కాలం పాటు నిర్విరామంగా అలుపెరగని పోరాటాలు చేస్తూ, ఎన్నో పోరాటాలకు అండగా నిలిచి ప్రజల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించి గడిచిన ఎన్నికల్లో 100% స్ట్రైక్ రేట్ సాధించి, 21 ఎమ్మెల్యే స్థానాలకు 21 స్థానాలు విజయం సాధించి, 2 ఎంపీ స్థానాలకు గాను 2 స్థానాలు విజయం సాధించి, దేశ చరిత్రలో చారిత్రాత్మక విజయం సాధించి రాజకీయ చరిత్రలోనే పెను సంచలనాలు సృష్టించిన జనసేన పార్టీకి శాశ్వత గుర్తింపురావడం చాలా గర్వంగా ఉందని అన్నారు. గతంలో పవన్ కళ్యాణ్ గారు దేశ రాజకీయాల్లో జనసేన స్థానం సుస్థిరంగా ఉంటుందని అన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే నేడు కూటమి ప్రభుత్వం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ముఖ్య కారణం పవన్ కళ్యాణ్ గారని, అలాగే గతంలో ఎక్కడ సమస్య ఉంటే అక్కడ జనసేన పార్టీ ఉండేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ గారు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తున్నారని, అలాగే సమస్య ఉందని తన దగ్గరకు వచ్చిన ప్రతి వ్యక్తికి న్యాయం చేస్తున్నారని కొనియాడారు.

# అమిత్ షా ను బర్త్ రఫ్ చేయాలి

**కాంగ్రెస్ నేతలు డిమాండ్**

**నెల్లూరు జనవరి 22 సూర్య న్యూస్** నెల్లూరు ఏఐసిసి పిలుపుమేరకు రాజ్యాంగ శిల్పి అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన సిగ్గుమాలిన వ్యాఖ్యలు ను




ఖండిస్తూ నెల్లూరు రూరల్ కొత్తూర్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. జై బాపూజీ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుపయ్య డిమాండ్ చేశారు. రాజ్యాంగ రూపశిల్పి అణగారిన వర్గాల ఆశాజ్యోతి నిమ్న కులాల జీవితాలలో వెలుగులు నింపిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను వక్రీకరించి మాట్లాడడం సిగ్గుచేటు అని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉడతా వెంకట్రావు యాదవ్ అన్నారు. 75 సంవత్సరాల రాజ్యాంగ స్ఫూర్తి,విలువలపై చర్చించే బదులు,అంబేద్కర్ గారిని అసభ్యంగా వక్రీకరించి మాట్లాడటం బిజెపి నిజస్వరూపాన్ని బయటపెట్టిందని అన్నారు. వెంటనే బేషరతుగా అమిత్ షా క్షమాపణలు చెప్పాలని , హోమ్ మినిస్టర్ గా ఉన్న అమిత్ షాను. బర్త రఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఇటీవల అమీషా వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపే అని అలాగే గుత కొంతకాలంగా దళితులపైన అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలతో సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు అలాగే అమిత్ షా తన నైతిక విలువలను కాపాడుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బాల సుధాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సురేష్ సంజయ్ హుస్సేన్ భాష జనరల్ సెక్రెటరీ ఇర్ఫాన్ సుజాత సేవాదళ్, బద్రి,, మరియదాస్, సమీర్,సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# అయినవిల్లి వినాయకునికి భక్తులు విరాళం





**ఆత్రేయపురం/అయినవిల్లి జనవరి 22 సూర్య న్యూస్ :** అయినవిల్లి విగ్నేశ్వర స్వామికి విరాళం అందజేశారు. డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం వరసిద్ధి వినాయకుడి అయినవిల్లి విఘ్నేశ్వర స్వామికి అమలాపురం కు చెందిన ప్రభాల రమేష్ వారి కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించి, అన్న ప్రసాద ట్రస్ట్ నకు విరాళంగా .25,000 అధికారులకు అందజేశారు. అలాగే కాకినాడకు చెందిన చాగంటి ఫణి కుమార్ వారి కుటుంబ సభ్యులు దర్శించి,10,000 స్వామివారికి విరాళాలు అందజేశారు. దాతలకు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ముదునూరి సత్యనారాయణ రాజు ఆలయ ప్రధాన అర్చకులుతో ఆశీర్వచనం చేయించి శేష వస్త్రములతో సత్కరించి స్వామి వారి చిత్రపటం అందజేశారు.

### ఫ్రెండ్లీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

# బాలరామునికి ప్రత్యేక పూజలు

**గోరంట్ల జనవరి 22సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలోని మాధవరాయ దేవాలయం ఎదురుగా గల ఫ్రెండ్లీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అయోధ్య బాల




రాముని చిత్రపటానికి ప్రత్యేక పూజలునిర్వహించారు. అయోధ్య రామ మందిరం లో బాల రాముడి విగ్రహం ప్రతిష్టించి నేటికీ సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఫ్రెండ్లీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాల రాముని చిత్రపటానికి ఘనంగా పూజలు నిర్వహించి వడపప్పు బెల్లం పానకం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేదర సాయి చరణ్, మేదర అమర్నాథ్, భాను ప్రకాష్ రెడ్డి, మేదర అనిల్,కేఎం కిరణ్ సాయి, రాజశేఖర్, మేదర చిరంజీవి, మేధర రామ్ చరణ్ దాస్, మేదర శ్రీనివాసులు, మేదర మంజు,దిలీప్ చక్రవర్తి, మేదర మధుబాబు, ఈడిగ రమేష్ బాబు,అరుణ్ నాయక్, సెల్ పాయింట్ షఫీ, మేదర్ కుమార్, మేదర్ శ్రీనివాసులు. మేధర ప్రణీత్, జిఎం సాయి తదితరులు పాల్గొన్నారు.

### రోడ్ల మరియు డ్రైనేజీ పనులకు ప్రారంభించిన

# న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల జనవరి 22 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణాలలో గ్రామాలలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని 37 వార్డు నందమూరి నగర్ మరియు 38 వార్డు వైయస్సార్ నగర్ లో నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్లను మరియు డ్రైనేజీలను టెంకాయ కొట్టి వాటిని ప్రారంభించడం జరిగింది మరియు అక్కడ ఉన్నటువంటి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో పట్టణాలలో గాని గ్రామాలలో గాని అభివృద్ధి అన్నది కనిపించలేదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకనే పట్టణాలకు , గ్రామాలకు మహార్దశ వచ్చిందని రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొస్తామని మంత్రి ఫరూక్ తెలిపారు.పనుల నాణ్యతలో ఎక్కడా రాజీపడేదే లేదని నాణ్యతమైన నిర్మాణం జరగాలని కాంట్రాక్టర్లకు తెలియజేసినఅనంతరం ప్రజలు నుంచి తెలుసుకున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు నూతన రోడ్లు రావడంతో నందమూరి నగర్ ప్రజలు





మరియు వైయస్సార్ నగర్ ప్రజలు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబునిసా దేరెడ్డి, శివనాగిరెడ్డి, తాటికొండ, మహేష్, మరాఠీ సూరి నందం బాబురావు, గిరినాథ్ సెంటర్ నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు మిద్దె చిన్న ఉసేని మండ్ల గురప్ప కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్ లాల్ నాగార్జున జైనాబి శ్రీదేవి మహబూబ్ వలి మామిడి నాగరాజు కుమార్ మాజీ కౌన్సిలర్ మామిడి ఉషారాణి తాటికొండ బుగ్గ రాముడు హిమమ్ హుస్సేన్ వడ్డే నాగేంద్ర ఉమాకాంతయ్యబాబు రావుఖలీల్. కసిరెడ్డి ప్రసాద్ రెడ్డి రమణ, కోటిరాఘవేంద్ర సౌభాగ్య వతి పాస్టర్ సురేష్ కుమార్, కరుణామయ స్కూల్ కరస్పాండెంట్ దండే దస్తగిరి దండే నరేష్ , ఇజ్రాయిల్ పాస్టర్ పాల్ జోసెఫ్ పాస్టర్ ఉప్పరి సురేష్ కుమార్ షేక్ మున్న, బద్రిశెట్టి రవి,వేణు మరియు మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే బాలకృష్ణకి వినతి పత్రం అంద చేసిన

# విద్యార్థి సంఘం నాయకులు

**హిందూపురం జనవరి 22సూర్య న్యూస్ :** స్థానిక పట్టణంలో ప్రభుత్వం మోడల్ డిగ్రీ కళాశాలను మరియు ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి అని శాసన సభ్యులు నందమూరి బాలయ్య కు బుధవారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ హిందూపురం పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వం ఉర్దూ కళాశాలను ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది అంతేకాకుండా హిందూపురం పట్టణంలో ప్రభుత్వ గర్ల్స్ ఎస్సీ బీసీ కళాశాల వసతి గృహాలు అద్దె భవనాల్లో ఉండడం వల్ల విద్యార్థినులకు సరైన సౌకర్యాలు కల్పించలేక విద్యార్థినిలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కనుక వీరికి సొంతభవనాలను ఏర్పాటు చేయాలని కోరారు ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాబావలి ఏఐఎస్ఎఫ్ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ నాయకులు నరసింహమూర్తి, మంజునాథ్, పాల్గొన్నారు.

# రాతిదూలం పోటీలను ప్రారంభించిన పామిడి వీర



**పామిడి జనవరి 22 సూర్య న్యూస్** మండలం పట్టణంలో ఆరాధ్య దైవమైనటువంటి అంకాలమ్మ కుంటమ్మ జాతర సందర్భంగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రాతిదూలం పోటీలు నిర్వహించారు భాగంగానే బుధవారం ఐదో జత ఎద్దుల జాతరను నీ వీర చేతుల మీదుగా ప్రారంభించారు మహిమగల మహనీయురాలు నాకు ఈ అవకాశం కల్పించిన కమిటీ సభ్యులకు రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు నారా లోకేష్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయండి

**ఆలూరు జనవరి 22 సూర్య న్యూస్ :** నేడు రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఆలూరు నియోజకవర్గంలోని 6 మండలాల్లో ఘనంగా



జరపాలనిఆలూరు నియోజకవర్గం ఇంచార్జి వీరభద్ర గౌడ్ తెలుగుదేశం పార్టీ నాయకులను కోరారు. ఉదయం10.గం ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కేక్ కటింగ్ చేయడం జరుగుతుంది. కావున తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, క్లస్టర్ , యూనిట్ బూత్ ఇన్చార్జులు, పార్టీ అనుబంధ సంఘాల ఐటీడీపి తెలుగుయువ బి విజి అభిమానులు మరియు కూటమి లో భాగమైన జనసేన.బీజేపీ నాయకులు కార్యకర్తలు ఆలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నకు ఉదయం 10.గంటలకు చేరుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలని ఆయన అన్నారు.

# ఒక మంచి వ్యక్తి..మానవత్వం ఉన్న మనిషి

**ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే మనసున్న...ఆ వ్యక్తి గొంతు మూగబోయింది**

**సోమందేపల్లి జనవరి 22 సూర్య న్యూస్** ఆ వ్యక్తి మరణంతో ప్రతి ఒక్కరూ మానవత్వంతో బాధపడుతు,,మానవత్వాన్ని మరొక్కసారి గుర్తు చేస్తున్నారు..కన్నీటి పర్యంతం




అవుతున్నారు..ఆ వ్యక్తి ఎవరో తెలుసా....రండి వివరాల్లోకి వెళదాం..శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు,నిమ్మకాయల రామాంజనేయులు, ఆయన కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ నేడు మరణించడం జరిగింది..ఈ కలియుగంలో ఒక మనిషి చనిపోతే చూసి చూడనట్లు వెళ్లే ఈ కాలంలో మరి నిమ్మకాయల రామాంజనేయులు మరణ వార్త తెలియగానే పార్టీలకతీతంగా ఆయన పార్తివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్నారంటే ఆ వ్యక్తి నిజాయితీని,ఆ వ్యక్తి మంచితనాన్ని, కళ్ళతో పాటు మనసుతో కూడా ప్రజలు చూశారు కాబట్టే ఆయన మృతదేహానికి నివాళులర్పించడానికి వందల సంఖ్యలో వస్తున్నారు,అన్నా మీరు ఎక్కడున్నా మీ ఆత్మ శాంతించాలని,అలాగే మీ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుని దీవెనలు,మీ దీవెనలు ఎల్లవేళలా ఉండాలని మీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని,సోమందేపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఆయన శ్రేయోభిలాషులు, తదితరులు ఘనంగా ఆయన మృతదేహానికి నివాళులర్పించారు.

### పేట డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన

# జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

**జగ్గయ్యపేట జనవరి22 సూర్య న్యూస్ :** పట్టణ డంపింగ్ యార్డ్ విలియంపేటకు ఆనుకొని ఉన్నందున ప్రజలు ఇబ్బంది.పడుతున్నారని,యార్డు స్థలాన్ని మార్చాలని ఎమ్మెల్యే రాజగోపాల్ (తాతయ్య) ఇటీవల కలెక్టర్ ను కోరారు. దరిమిలా జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ,ఎమ్మెల్యే తాతయ్యతో కలిసి బుధవారం డంపింగ్ యార్డును పరిశీలించారు. డంపింగ్ యార్డ్ ను వీలైనంత త్వరగా పూర్తిస్థాయి గ్రీనరీగా మారుస్తామని కలెక్టర్ అన్నారు. ప్రజల్లో




కూడా మార్పు రావాలని సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను తక్షణమే వాడకం తగ్గించాలని,డంపింగ్ యార్డ్ లో కేవలం తడి చెత్త, పొడి చెత్త లాంటివి మాత్రమే ఉండాలని అన్నారు. ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్ ను క్లీన్ గా ఉంచేలా చర్యలు తీసుకుంటామని,మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేసి డంపింగ్ యార్డ్ ను ఉద్యానవంగా మారుస్తామని అన్నారు. ఇప్పటికే స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ పట్టాభి జగ్గయ్యపేటను పైలెట్ ప్రాజెక్టుగా ప్రతిపాదించారని అందుకు అనుగుణంగా జగ్గయ్యపేట డంపింగ్ యార్డ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ రామ్మోహన్, 14వ వార్డు విలియంపేట కౌన్సిలర్ నకిరకంటి వెంకట్,9 వ వార్డ్ కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య,శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వలసల నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలి

**వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు తిక్కన్న**

**మంత్రాలయం జనవరి 22 సూర్య న్యూస్** వలసల నివారణకు ఉపాధి హామీ పనులు వేగంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇ. తిక్కన్న కోరారు. బుధవారం స్థానిక ప్రైవేటు అతిథి గృహంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి. ప్రాణేష్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గం లో వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో ఊళ్ళను వదిలి సుదూర ప్రాంతాలైన బెంగళూరు హైదరాబాదు, గుంటూరు బొంబాయి లాంటి పట్టణాలకు వలసలు పోవడం జరుగుతోందని ఆవేధన వ్యక్తం చేశారు. నియోజకవర్గం లో పేద మధ్యతరగతి కుటుంబాలు చిన్నపిల్లల సైతం వదిలి వలసలు పోతున్నా కూడా సంబంధిత అధికారులు పాలకులు గానీ స్పందించకపోవడం దారుణమన్నారు. నియోజకవర్గంలో తక్షణమే వలసలను నియంత్రించాలని ఉపాధి పనులు కై దరఖాస్తు చేసుకునే వారందరికీ తక్షణమే జాబు కార్డులు ఇవ్వాలని వందరోజుల పని దినాలు పూర్తయిన కుటుంబానికి అదనంగా వంద



రోజులు పని దినాలు కల్పించాలని రోజు వేతనం 600 /- రూపాయలు ఇవ్వాలని రెండు పూటల పని విధానాన్ని రద్దు చేయాలని పని ప్రదేశాల్లో మెడికల్ కిట్లు, టెంట్లు సరఫరా చేయాలని పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి ఐదు లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్ ల పై రాజకీయ వేధింపులు ఆపాలని అవినీతి చేసిన వారిని తొలగించాలని శ్రమశక్తి సంఘాలు మేటీలకు ఐదు రూపాయలు పారితోషకం ఇవ్వాలని పని అడిగిన వారందరికీ పని కల్పించాలి నిరుద్యోగ భృతి చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆదోనిలో జరుగనున్న సదస్సును జయప్రదం చేయాలని ప్రతి ఒక్కరూ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఆ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు టి.లక్ష్మన్న ,జిల్లా కమిటీ సభ్యులు ఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## గ్రామీణ ప్రాంతాల మధ్య రహదారుల అభివృద్ధికి కృషి

**ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

**కృష్ణా బ్యూరో జనవరి 22సూర్య న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల మధ్య రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. కోడూరు



మండలం మందపాకల నుంచి ఇరాలి వరకు పంచాయతీరాజ్ శాఖ ప్రాజెక్టు ఇంప్లిమెంట్ యూనిట్ పర్యవేక్షణలో పీ.ఎం.జీ.ఎస్.వై -3 నిధులు రూ.3,88,42,000 లతో ఐదు కిలోమీటర్లు పొడవున నిర్మిస్తున్న నూతన తారు రోడ్డును ఆయన బుధవారం పరిశీలించారు. మందపాకల నుంచి చింతకోళ్ల వరకూ ఉన్న రోడ్డును తారు రోడ్డుగా అభివృద్ధి చేస్తామని, గ్రామంలో సీసీ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. చింతకోళ్ల వరకు ఉన్న ఈ రోడ్డును ఇరాలి వరకూ నూతన రోడ్డుగా పొడిగించి రామకృష్ణాపురం ప్రధాన రహదారికి కలుపుతున్నట్లు తెలిపారు. తద్వారా మందపాకల, చింతకోళ్ల ప్రజలు నేరుగా రామకృష్ణాపురం వెళ్లే అవకాశం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, పీఆర్ డీఈఈ పగడాల సురేష్ బాబు, పీఆర్ ప్రాజెక్టు జేఈ నందిపాటి రాజశేఖరరెడ్డి, పీఆర్ ఏఈఈలు బ్రహ్మానందబాబు, విజయ్ కుమార్, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గుడివాడ డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వి. ధీరజ్ వినీల్



**కృష్ణా బ్యూరో జనవరి 22సూర్య న్యూస్ :** గుడివాడ సబ్ డివిజన్ నూతన డిఎస్పీగా వి. ధీరజ్ వినీల్ సోమవారం మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టారు. రాజేంద్రనగర్ లోని డీఎస్పీ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు చేపట్టిన ధీరజ్ వినిల్ కు సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు, పోలీస్ అధికారులు పుష్పగుచ్చాలు అందిస్తూ స్వాగతం పలికారు.

## రంగా గురుస్వామికి ఎమ్మెల్యే పరామర్శ... బుద్ధ ప్రసాద్



**కృష్ణా బ్యూరో జనవరి 22సూర్య న్యూస్ :** చల్లపల్లిలో ఆర్యవైశ్య ప్రముఖులు శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి క్షేత్రం వ్యవస్థాపకులు అన్నవరపు పాండురంగారావు గురుస్వామిని మంగళవారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పరామర్శించారు. ఇటీవల స్వల్ప గుండెపోటుకు గురై స్టంట్ వేయించుకుని ఇంటి వద్ద కోలుకుంటున్న పాండురంగారావును పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ వరదా హరిగోపాల్, టీడీపీ వాణిజ్య విభాగం జిల్లా నాయకులు జల్లూరి ప్రసాద్, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ఉరిమి మణికాంత్, ఆర్యవైశ్య ప్రముఖులు కొల్లిపర మధు, తమ్మన సతీష్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన వేద విద్యార్థుల భౌతికకాయలకు పూలమాలవేసి నివాళులర్పించిన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి





**మంత్రాలయం జనవరి 22 సూర్య న్యూస్** ఈ ఘటన సీఎం చంద్రబాబు నాయుడు మరియు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ అన్ని విధాల ప్రభుత్వం తరపున కుటుంబ సభ్యులను ఆదుకుంటామని అనే భరోసా ఇచ్చిన టీడీపి ఇంచార్జ్ కర్ణాటకలో నిన్న రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన ముగ్గురు వేద విద్యార్థులు మరియు డ్రైవర్ భౌతిక కాయాలకు బుధవారం మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు నాయుడు మరియు మంత్రులు కూడా సంఘీభావం ప్రకటించారని వారికి కొండంత ధైర్యం చెబుతూ అన్ని విధాలుగా ప్రభుత్వం నుంచి ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ నాయకులు అశోక్ రెడ్డి, వరదరాజులు,రఘు, డిసిసి తిమ్మప్ప, శివ,డేవిడ్ మరియు తదితరులు పాల్గొని మృతులకు నివాళులర్పించారు.

## మొక్కజొన్న పంటను పరిశీలించిన కర్నూలు

**వ్యవసాయ అధికారి సాలు రెడ్డి**

**సి.బెళగల్ జనవరి 22 సూర్య న్యూస్** మండలంలోని మండల వ్యవసాయ కేంద్రంలోని వ్యవసాయ అధికారి అధ్యక్షతన కర్నూలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ సాలు





రెడ్డి గారు రైతు సేవా కేంద్రాన్ని సందర్శించడం జరిగినది. అనం తరం క్షేత్రస్థాయిలో సాగు చేస్తున్న టువంటి మొక్కజొన్న పంటను పరిశీలించడం జరిగినది.ప్రస్తుతం మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్ర త్తలు మరియు సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా భూసార పరీక్షల విధానాన్ని గురించి రైతులకు తెలియజేశారు. ప్రభుత్వము కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని 2024 ఖరీఫ్ సీజన్ నందు కంది పంటను సాగు చేసిన రైతులు ప్రభుత్వమునకు కందుల కొనుగోలు రిజిస్ట్రేషన్ కొరకు గ్రామ పరిధిలోని వ్యవసాయ సహాయకులకు సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. ప్రధానంగా ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ధరకు కందుల కొనుగోలు జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామ వ్యవసాయ సహాయ కులతో సమీక్ష సమావేశం నిర్వహించారు రబీ సీజన్ నందు సాగు చేసిన పంటలకు తప్ప కుండా 100% ఈకేవైసీ పూర్తి చేయాలని వ్యవసాయ సహాయకులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ మరియు ఏఈఓ హిమబిందు ఆ గ్రామ రైతు సేవ కేంద్ర ఇన్చార్జిలు, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# నకిలీ బంగారం విక్రయ ముఠా గుట్టును రట్టు 10 మంది అరెస్టు

### 21 లక్షల నగదు.5 బైకులు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో జనవరి 22 సూర్య న్యూస్** అసలైన బంగారం తక్కువ ధరకు అమ్ముతామని







నమ్మబలికించి, నమ్మినవారికి నకిలీ బంగారం ఇచ్చి డబ్బులతో ఉడాయించిన పది మంది ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి స్థానిక పోలీస్ స్టేషన్ లో పెనుకొండ డీఎస్పీ వెంకటేశ్వర్లు విలేకరులతో అరెస్టు అయిన వ్యక్తుల వివరాలు ఈ విధంగా 1.రానా క్రిష్ణ బాబు,శికాపాలెం గ్రామం అన్నమయ్య జిల్లా,2.శాంత రాజ్,కాశాపురం గ్రామం తుమకూరు జిల్లా కర్ణాటక,3. నయాజ్ అహ్మద్,కొరటి గేరే గ్రామం తుంకూర్ జిల్లా కర్ణాటక)4.ఈరన్న, గౌరీ బిందెనూరు.5.బాబు, గౌరీ విందునూరు.6.చికారి అర్జున్, గౌరీ బిందనూరు. 7. గోవిందుల ఆనంద్ బాబు, శికారిపాలెం అన్నమయ్య జిల్లా.8.పోమర్ బంగారి, శికారి పాలెం అన్నమయ్య జిల్లా,9.ఈడిగ హరిప్రసాద్, సోమందేపల్లి గ్రామం సత్యసాయి జిల్లా,10.పిచ్చికుంట్ల మారెప్ప, సోమందేపల్లి గ్రామం సత్యసాయి జిల్లా, పై తెలిపిన వ్యక్తులందరు.ఒక ముఠాగా ఏర్పడి డబ్బులు సులభంగా సంపాదించాలన్న ఆశతో నకిలీ బంగారు దండలు కొనుగోలు చేశారన్నారు. అందులో కొంత మేరకు బంగారు గుండ్ల ను చేయించి వ్యాపారస్థులకు మాయ మాటలు చెప్పి మోసం చేయడం జరిగిందన్నారు. సెల్ ఫోన్ల ద్వారా విడపనకళ్ కు చెందిన ఈశ్వరన్న, కుప్పం కు చెందిన ముని వెంకటేష్ లను ఎర వేసి భూముల్లో తవ్వకాలు జరిపినప్పుడు పురాతన ధనం లభించిందని తక్కువ మొత్తానికి బంగారం ఇస్తామని చెప్పి ఈనెల 9న సోమందేపల్లి మండలంలోని బ్రాహ్మణ పల్లి వద్దకు రప్పించారు. మొదట ఈశ్వరన్న దగ్గర 8 లక్షలు, తరువాత ముని వెంకటేష్ వద్ద 13 లక్షలు నగదు తీసుకొని నకిలీ బంగారు దండాలు ఇచ్చి నగదు ముట తో పరారీ అయ్యారు. తాము మొసపోయామని తెలుసుకున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెనుకొండ సీఐ రాఘవన్, సోమందేపల్లి ఎస్.ఐ రమేష్ బాబు,దర్యాప్తు చేపట్టి బుధవారం వారిని చాకచక్యంగా అరెస్టు చేశారని, నిందితుల నుంచి రూ. 21 లక్షల నగదు తోపాటు ఐదు సెల్ ఫోన్లు , ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారని మరి కొంతమందిని త్వరలో అరెస్టు చేస్తామని పెనుకొండ డీఎస్పీ వెంకటేశ్వర్లు పత్రికా విలేకరుల సమక్షంలో తెలిపారు. తక్కువ మొత్తానికి బంగారం ఇస్తామని ఫోన్లు చేసి ఆశ చూపితే ఆకర్షణ కు గురి కావద్దని ప్రజలకు సూచించారు.కేసు ఛేదించడానికి కృషి చేసిన పెనుకొండ సీ.ఐ రాఘవన్, సోమందేపల్లి ఎస్.ఐ రమేష్ బాబు,లను అలాగే పోలీసు సిబ్బందిని, డీఎస్పీ వెంకటేశ్వర్లు,అభినందించారు.

### ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా

## హెల్మెట్ ధరించాలి

**మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవియన్ రాజు**

**జగ్గయ్యపేట జనవరి22 సూర్యన్యూస్ :** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎంవీఐ రాజు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు



సందర్భంగా బుధవారం. జగ్గయ్య పేట పట్టణంలో హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలతో మోటర్ వెహికల్ కార్యాలయం నుండి పట్టణ ప్రధాన కూడళ్లలో బైక్ ర్యాలీ ని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవి యన్ రాజు,,ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవియన్ రాజు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలను నడిపేవారు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించాలని తెలియజేశారు.వాహనాలను నడిపేటప్పుడు మద్యం సేవించి నడుపరాదని,ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయరాదని అన్నారు.సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దన్నారు.ఓవర్ స్పీడ్ తో డ్రైవ్ చేయరాదని,ట్రాఫిక్ రూల్స్ ను తప్పకుండ పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్,ట్రాఫిక్,ఫైర్ శాఖల కార్యాలయ సిబ్బందితో పాటు కెవిపి సిమెంట్ మారుతి,బజాజ్,టివియస్,హీరో,హెూండా,హుండై,యమహా షోరూంల సిబ్బంది పలువురు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## శ్రీ దాసాంజనేయ స్వామి గుడి విరాళం

**గన్నవరం జనవరి 22 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని బాపులపాడు గ్రామ వాస్తవ్యులు ఆర్ కె బోర్ వేల్స్ అధినేత లయన్ మేడికొండ రామకృష్ణ ను కలిసి



బాపులపాడు శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో జనవరి 30వ తేదీ నుండి ప్రారంభమై ఫిబ్రవరి 2 వ తేదీన జరుగనున్న ధ్వజ స్తంభము, మరియు ఇతర విగ్రహముల ప్రతిష్టగురించి తెలియ పరచి ప్రతిష్టా మహోత్సవమునకు ఆహ్వానించడమైనది. తప్పకుండా ప్రతిష్టా మహోత్సవానికి కుటుంబ సమేతంగా విచ్చేస్తామని తెలియజేశారు. వీరు వెంటనే స్పందించి 25,000 వేల రూపాయలు స్వామివారికి సమర్పించినారు. వీరి కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు మారేపల్లి నరసింహాచార్యులు అర్చనలు జరిపించి తీర్థ ప్రసాదములు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు మేడికొండ రామకృష్ణ కు ధన్యవాదములు తెలియజేశారు.

## రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

**ఏడిఆర్ జాన్సన్**

**మహానంది జనవరి 22సూర్య న్యూస్:** మహానంది రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని అప్పుడే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని నంద్యాల ఆర్ ఏ ఆర్ ఎస్



అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఏడిఆర్ జాన్సన్ బుధవారం పేర్కొన్నారు. మండలంలోని బొల్లవరం గ్రామంలో పొలం బడిలో భాగంగా రబీ సీజన్ లో వేసిన వరి పంటను పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో పచ్చి రొడ్డ సాగు చేయాలన్నారు. దీనిని దమ్ము చేసిన అనంతరం వరి నాటు వేసే ముందు భూమిలో ఫాటోస్, యూరియా, భాస్వరం వేయాలన్నారు. నాటు వేసిన 30 రోజులకు యూరియా, పొటాష్ పై పాటుగా వేయాలన్నారు. పొట్ట దశలో మరోసారి యూరియా మరియు ఫాటోస్ పై పాటుగా వేయాలని భాస్వరాన్ని అధిక శాతం పై పాటుగా వేస్తే మొక్కలు తీసుకోవని అది భూమిలోనే ఉండిపోతుంది అని దానివల్ల రైతులకు నష్టం తప్ప లాభం లేదన్నారు. ఇవే పద్ధతులు రబీ సీజన్లో పాటించాలన్నారు. ప్రస్తుతం పరిశీలించిన వరి పొలంలో బాస్వర శాతం అధిక మొత్తములో పేరుకు పోయిందన్నారు. దీనివల్ల వేర్లు నల్లబడి ఎదుగుదల నిలిచిపోతుందన్నారు. అగ్గి మచ్చ తెగులు వల్ల ఆకులు గిడస భారీ పోతున్నాయని దీనికి తెగుళ్ల మందు పిచికారి చేయాలన్నారు. లద్దె పురుగు ఆకుముడుత పురుగు ఉన్నాయని గుళికలతో పాటు పురుగు మందులను వాడాలని సూచించారు. వీటన్నిటితోపాటు జింకు లోపం కూడా ఉందని జింకు సల్ఫేట్ ను మొదటనే నాటు వేసే ముందే భూమిలో వేసి ఉండాల్సింది అన్నారు. మార్కెట్లో లభిస్తున్న జింకు పిచికారి చేయాలన్నారు. అనంతరం పొలంలో నిలువ ఉన్న నీటితోపాటు వ్యవసాయ బావిలోని నీటిని కూడా పరీక్షించారు. పొలంలో నీటిని పరిశీలించగా ఉప్పు శాతం అధికంగా ఉందన్నారు. ఎడాపెడా పాస్పెట్ వెదజల్లడం వల్ల భూమిలో ఉప్పు శాతం పెరిగిపోయింది అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడి రాజశేఖర్ శాస్త్రవేత్తలు రవికుమార్, మహానంది వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

## మిక్కింపేటలో దారుణ హత్య

**కొడవలూరు జనవరి 22 సూర్య న్యూస్** మండల పరిధిలో ని మిక్కింపేట గ్రామం వద్ద దారుణ హత్య చోటు చేసుకుంది.మృతుడు బుచ్చిరెడ్డిపాలెం మండలం చెల్లాయపాలెం



గ్రామానికి చెందిన దేవుళ్ళ రమేష్ గా పోలీసులు గుర్తించారు.ఆటోలో స్టీల్ సామానులు అమ్ముకుంటూ వస్తున్న వ్యక్తిని అటకించి హత్య చేసిన దుండగులు. ఎనిమిది మంది వ్యక్తులు రెండు కారులలో వచ్చి అడ్డగించి హత్య చేసినట్లుగా పేర్కొంటున్న స్థానికులుఘటనపై సమాచారం అందుకున్న సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసిన కొడవలూరు పోలీసులునెల్లూరు రూరల్ డిఎస్పి శ్రీనివాసరావు, కొడవలూరు సిఐ సురేంద్రబాబుల ఆధ్వర్యంలో పోలీసుల ప్రత్యేక దర్యాప్తు చేస్తున్న పోలీసులుకుటుంబ కలహాల నేపథ్యంలో కుటుంబ సభ్యులే దాడి చేసి హతమార్చినట్లుగా అనుమానిస్తున్న పోలీసులు.

# సాగునీరు ఎద్దడి రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం : ఎమ్మెల్యే కాగిత

**పెడన జనవరి 22 సూర్య న్యూస్ :** పెడన నియోజకవర్గంలో చివరి భూముల వరకు ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా సాగునీరు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నామని స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద అన్నారు. బుధవారం పెడన నియోజవర్గంలోని పెడన మండలంలో ఉన్న ఇసుక పర్ర డ్రైన్, యు బి ఎస్ ఎస్ ఛానల్, కొత్త కాలవ కంచడం నుంచి చోడవరం దగ్గర న్యూ బిఎస్ఎన్ఎల్ ఛానల్ లోకి కలిసేందుకు ఏర్పాటు చేసిన కొత్తకాలువను, వడ్లమన్నాడు డ్రైన్, ఒక కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా గుడ్లవల్లేరు లాకులు వద్ద ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్ సీజన్లో నీటి ఎద్దడి లేకుండా చేస్తానని , కంచడం చోడవరం మధ్యలో ఉన్న మురుగు కాలం నుంచి గతంలో సైఫన్ ఏర్పాటు చేయడం జరిగిందని అప్పట్లో కొంత పనులు కూడా చేయడం జరిగిందని అదిలాగిపోవడంతో సాగునీటికి రైతు ఇబ్బంది పడుతున్నారని ఆ గ్రామాల రైతులతో మాట్లాడి పనులు చేపట్టేందుకు ఎస్టిమేషన్ తయారు చేస్తామని కూడా తెలియజేశారు. కంచడం,చోడవరంరైతులతో మాట్లాడి సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కాగితా అన్నారు. వడ్లమన్నాడు మురుగు డ్రైనేజీ పూడిక పెరిగిపోయిందని , పుడితేత పనులకు ఆర్డర్స్ తీసుకొస్తున్నామని అలాగే నియోజకవర్గంలో కృత్తివెన్ను, బంటుమిల్లి మండలాల్లో కూడా



డ్రైనేజీలు పూడికి తీత పనులు చేపట్టనున్నామని ఆయన అన్నారు. పెడన నియోజకవర్గంలో డ్రైనేజీ పంట కాలవలు పనులను త్వరితగతిన చేపట్టి ఖరీఫ్ సీజన్ కు ముందే సిద్ధపరుస్తామని, ఎక్కడైనా పూడికలు ఉంటే నీటి సంఘం అధ్యక్షులు తీసి సభ్యులు ఆయా పనులను గుర్తించి అందజేయాలని ఈ ఈ కి ఇచ్చి పలు పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలంటే నీటి సంఘం అధ్యక్షులు, డిసి ప్రెసిడెంట్లు ఆయా పరిధిలోని డ్రైనేజీ ,పంట కాలువలు పూడికలను మరమ్మత్తులు చేపించేందుకు లిస్టులు తయారుచేసి అందజేయాలని కోరారు. సమావేశానికి రాని నీటి సంఘం అధ్యక్షులు కూడా తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ ఈ కొడాలి బాబు తో మాట్లాడి కంచడం చోడవరం మధ్యలో ఉన్న సైఫన్ను పనులు పూర్తి చేసేందుకు కృషి చేయాలని ఇరిగేషన్ ఈ ఈ కి సూచించారు. వడ్లమన్నాడు డ్రైన్ పనులు, ఎలకూరు కాలువ పనులు చేపట్టాలంటే పామర్రు ఎమ్మెల్యే గుడివాడ ఎమ్మెల్యే లను సంప్రదించి ఆయా పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేన పెడన నియోజకవర్గం ఇన్చార్జి పంచకర్ల సురేష్, పెడన జడ్పిటిసి అర్జ వెంకట నగేష్ , తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సేలపాటి ప్రసాద్, గౌతమ్ బీసీ మెంబర్ ఎం సుబ్రహ్మణ్యం చౌదరి (పెదబాబు) చేవెంద్రా నీటి సంఘం అధ్యక్షుడు సిహెచ్ సోంబాబు, ఇరిగేషన్ దిగి ఎస్ శ్రీను, ఇరిగేషన్ ఎ ఇ లక్ష్మి తులసి, కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

### కౌంటర్ మీద కౌంటర్ ఇచ్చిన -
## వైసిపి జిల్లా అధికార ప్రతినిధి వీర చలపతిరావు

**కొడవలూరు జనవరి 22 సూర్య న్యూస్** మండలం లో నార్త్ రాజుపాలెం లో మొన్నటి రోజు మీడియా సమావేశంలో టిడిపి నాయకులు చేసిన మూడు కార్యక్రమాలపై ప్రశ్నిస్తే, నాయకులు అడిగిన దానికి సమాధానం చెప్పకుండా , చలపతిరావు ఆస్తులు దోచుకున్నాడు అని ఏదేదో మాట్లాడడం సరికాదని ,చలపతిరావు ఏదైనా అక్రమాలు చేసిఉంటే దానిని బైట పెట్టవచ్చు అని , తనవద్ద ఉన్న ప్రతి ఆస్తికి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నాయని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు అన్నారు .కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలోని వైసిపి పార్టీ కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలోని వైసిపి పార్టీ కార్యాలయం వద్ద వైసిపి జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు మీడియా సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నార్త్ రాజుపాలెంలో జరుగుతున్నా అక్రమాలలో భాగమైన మైనర్ బాలుడి పేరుపై ఉన్న దేవస్థాన భూములు కాపాడాలని , పంచాయితీ కి నష్టం కలిగేలా తొంభైఆరు లక్షలు ఉన్న పొలాన్ని తొమ్మిది లక్షలకు తగ్గించడంపై , నార్త్ రాజుపాలెం పంచాయితీకి ఉపయోగపడే ప్రభుత్వ భూమిలో కడుతున్న అక్రమ కట్టడాలను బైట పెడితే సంవాదం చెప్పకుండా , ఏదేదో మాట్లాడుతూ ,నాపై రెడ్ బుక్ రాజ్యాంగం తీసుకొస్తామని బెదిరిస్తే బెదిరిపోయావారు లేరని , తనకు సంబంధించిన ప్రతి ఆస్తికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని అన్నారు .రాబోయే రోజుల్లో నార్త్ రాజుపాలెంలో జరుగుతున్నా అక్రమాలను ఒక్కొక్కటిగా బైటపెట్టి టిడిపి నాయకులవల్ల ఎంయల్ఏ మంచి పేరు వస్తుందా చెడ్డపేరు వస్తుందా అని , అన్ని ఆధారాలతో ఎంయల్ఏ ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని అన్నారు .ఈ సమావేశంలో మండల కన్వీనర్ శేషగిరి బాబు , ఎంపిపి గాలి జ్యోతి , సర్పంచ్ బొచ్చు సుప్రియ , కొండా శ్రీనివాసులు రెడ్డి , స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### ప్యాసింజర్ రైళ్ల ను కుంభమేళాకు తరలించి
## చిన్నపాటి పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారు

**గుంతకల్లు జనవరి 22 సూర్య న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.మహేంద్ర ఆధ్వర్యంలో డి.ఆర్.ఎం కి వినతి పత్రం అందజేశారు.జిల్లా నాయకులు వై.వి.రహమతుల్లా, షేక్ ఆలం నవాజ్,ఖాదర్ వలీ,నబి రసూల్ పాల్గొని వినతి రూపంలో రైల్వే అధికారి డి.ఆర్.ఎం కి అందచేశారు.రాష్ట్ర వ్యాప్తంగా పేద బడుగు బలహీన వర్గాలకు ప్రయాణాలకు అనుకూలంగా ఉండే పేద ప్రజలు తక్కువ ఖర్చుతో వందల కిలోమీటర్లు ప్రయాణం సౌకర్యం కలిగిన ప్యాసింజర్ రైలును గత నెల డిసెంబర్ 26-12-2024 న నుండి మార్చి 01-2025 వరకు ఆరు రైళ్లను 75 రోజులపాటు పైగా రద్దు చేయడంతో పేద, చిన్నపాటి వర్గాల ప్రజలకు సౌకర్యం లేక అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. నిత్యం ప్రతిరోజు రద్దీగా ప్రయాణాలు సాగిస్తున్న చిన్న చిన్న వ్యాపారస్తులు, రోజువారీ కూలీ పనులు చేసేవారు, వ్యవసాయ పనులు కొనసాగించువారు,ఉన్నత విద్య కోసం ప్రయాణించే విద్యార్థులు అలవాటు పడిన పేద ప్రజలు ప్యాసింజర్ రైలును రద్దు కావడంతో వారి దినచర్య పనులకు ప్యాసింజర్ రైళ్లలో ప్రయాణ సౌకర్యాలు కోల్పోతున్నారు. ప్రయాణం చేసే పేద వర్గాలకు చెందిన ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని వెంటనే ప్యాసింజర్ రైలును పున: ప్రారంభించేలా చేయాలని డి.ఆర్.ఎం చర్యలు తీసుకోవాలని, ఈ విషయాన్ని పై స్థాయిలో ఉన్నత రైల్వే అధికారులకు తెలియజేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రయాణం చేసే ప్రజల పక్షాన కోరడమైనదనీ ఈ విషయంపై డి.ఆర్.ఎం సానుకూలంగా స్పందించి పై స్థాయి ఉన్నతాధికారులతో చర్చించి త్వరగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎం.సువర్ణ,నరసన్న, తాయిదాస్,రామ్ చంద్ర,కుమార్,జిలాన్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.



## మంత్రాలయం ఎస్సైగా శివాంజల్ బాధ్యతలు స్వీకరణ



**మంత్రాలయం జనవరి 22 సూర్య న్యూస్ :** మంత్రాలయం నూతన ఎస్సైగా శివాంజల్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. మంత్రాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై శివాంజల్ మాట్లాడుతూ, శాంతి భద్రతల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, మంత్రాలయం పవిత్రతకు భంగం కలిగిస్తే, అక్రమ మద్యం, జూదం, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

### కంప్యూటర్ ల్యాబ్ ను ఉపయోగించుకొని...
## డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**ఐసిఐసిఐ బ్యాంక్ సేవలు అభినందనీయం:జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రామాపురం జనవరి 22 సూర్య న్యూస్** కంప్యూటర్ ల్యాబ్ ను ఉపయోగించుకొని డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. బుధ వారం ఉదయం రామాపురం మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఐసిఐసిఐ బ్యాంకు వారు కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా అందించిన నిధులతో ఏర్పాటు చేసిన 20 కంప్యూటర్లు గల కంప్యూటర్ ల్యాబ్ ను మరియు ఆస్ట్రానమీ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం మనం కృత్రిమ మేధ తో పోటీపడే ప్రపంచంలో ఉన్నామని, అందువల్ల డిజిటల్ నైపుణ్యాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఐసిఐసిఐ బ్యాంకు వారు తమ నిధులతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను మరియు ఆస్ట్రానమీ లాబ్ను విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉపయోగించుకుని వృద్ధిలోకి రావాలన్నారు. ఐసిఐసిఐ బ్యాంకు వారు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఏపీ మోడల్ పాఠశాలకు ల్యాబ్ లను ఏర్పాటుచేయడం ఎంతో అభినందనీయమన్నారు. తాను చదువుకునేటప్పుడు ఇలాంటి అవకాశాలు లేవని ఇప్పటి విద్యార్థులకు అవకాశాలు మెండుగా ఉన్నాయని, వాటిని సరిగ్గా ఉపయోగించుకుంటే గొప్ప స్థాయికి వెళ్ళవచ్చని విద్యార్థులకు సూచించారు. కంప్యూటర్ను మరియు మొబైల్ ఫోన్లను మంచి విషయాలకు మరియు నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉపయోగించుకోవాలని, సోషల్ మీడియాను ఉపయోగించవద్దని సూచించారు. అనంతరం పాఠశాలలో అన్ని వసతులు బాగున్నాయా లేదా అని విద్యార్థులను అడగగా అన్ని వసతులు బాగున్నాయని వారు జవాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ డిఇఓ శివ ప్రకాష్ రెడ్డి, ఐసిఐసిఐ బ్యాంకు రాయచోటి శాఖ మేనేజర్ ఏసుదాసు, తదితరులు పాల్గొన్నారు.





# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి

**భక్తులకు చిన్న ఇబ్బందులు కూడ కలుగకూడదు...అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**శ్రీశైల(దేవస్థానం) జనవరి 22 సూర్య న్యూస్** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి చిన్న ఇబ్బందులు కూడ తలెత్తకుండా శ్రీస్వామి అమ్మవార్లను సంతృప్తికరంగా దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం దేవస్థాన అన్న ప్రసాద వితరణ భవన ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ రూంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల నిర్వహణపై జిల్లాధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పి యుగంధర్ బాబు, శ్రీశైలం సబ్ డిఎఫ్ఓ మహమ్మద్ అన్వర్ ఆలీ, సబ్‌కలెక్టర్ సాదిక్ త్రివినాద్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఫిబ్రవరి 19 నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో దేవస్థానం సిబ్బంది, పోలీస్, జిల్లా అధికారులు సమన్వయముతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసేందుకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని సూచించారు. శాఖల వారిగా సమీక్షిస్తూ, అవసరమైన ప్రతిపాదనలను సమర్పిస్తే దేవస్థానం కార్యనిర్వహణాధికారిని సమన్వయం చేసి సంబంధిత ఏర్పాట్లపై చర్యలు తీసుకుంటామన్నారు. భక్తులకు చేసే ఏర్పాట్లపై 200 శాతం పకడ్బంది ప్రణాళికలు రూపొందిస్తే 100 శాతం అమలులోకి వస్తాయన్నారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, టాయిలెట్స్, పార్కింగ్, రవాణా, భక్తులకు శీఘ్రదర్శనం తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా వెంటనే స్పందించి ఏర్పాట్లలో నిమగ్నం కావాలన్నారు. లక్షల మంది పాదయాత్ర భక్తులు వచ్చే మార్గాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన



మందులు సిద్ధంగా ఉంచుకోవాలని మెడికల్ అధికారులను7 ఆదేశించారు.భీముని కొలను, కైలాసద్వారం ప్రాంతాల్లో ప్రమాదానికి గురైన బాధితులకు స్ట్రేచ్చర్లు, అంబులెన్సులను కూడా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ డిఎంఅండ్ హెచ్ఓను ఆదేశించారు. క్యూలైన్లలో స్వామిఅమ్మవార్ల దర్శనార్థమై వేచివుండే భక్తులు ఇబ్బందులు పడకుండా త్రాగునీరు, పాలు, అల్పాహారం అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారిని సూచించారు. తెలంగాణా, కర్ణాటక, ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 800 బస్సులు వచ్చే అవకాశం వుందని ట్రాఫిక్ అంతరాయం లేకుండా పటిష్ట ప్రణాళికలతో పార్కింగ్ చేసుకుని తిరిగి వెళ్ళేందుకు సూచిక బోర్డులతో పాటు తగు సూచనలను జారీ చేయాలన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా సమాచారం నిమిత్తం హెల్ప్ డెస్క్, కంట్రోల్ రూమును ఏర్పాటు చేసి తగు సమాచారాన్ని భక్తులకు తెలపాలన్నారు. శ్రీశైలక్షేత్ర పరిధిలో శానిటేషన్ సిబ్బందితో ఎక్కడ చెత్తా చెదారం, మురికికాల్వలు శుభ్రం తదితర పారిశుద్ధ్య పనులను 24 గంటల పాటు మూడు షిఫ్టులలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని డీపిఓ ను ఆదేశించారు. అటవీశాఖ పరిధిలో ఉన్న చెక్‌పోస్టులలో ఫిబ్రవరి 19 నుండి మార్చి 1వ తేదీ వరకు ఎలాంటి రుసుం తీసుకోకుండా వాహనాలను అనుమతించాలని ఫారెస్ట్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో దోమల నియంత్రణకు ఫాగింగ్ మిషన్లు వినియోగించాలని మలేరియా అధికారులను సూచించారు. హోటళ్ళలో విక్రయించే తినుబండరాలను శ్యాంపిల్స్ ను సేకరించి తనిఖీ చేయడంతో పాటు ధరల సూచికల బోర్డులను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై, లీగల్ మెట్రాలజి అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరాకు అమలు చేయడంతో పాటు అవసరమైన జనరేటర్లను సమకూర్చాలని ఎపిఎస్పి డీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయముతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. గతంలో జరిగిన చిన్న చిన్న లోటుపాట్లు వుంటే సరిచేసుకోవాలని సూచించారు. ఫారెస్ట్, పోలీసు అధికారులు సహకరించి సాక్షి గణపతి సమీపంలో ట్రాఫిక్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బ్రహ్మోత్సవాలలో అన్ని శాఖలు బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని అధికారులను సూచించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు శ్రీశైలంలో భక్తులకు చేస్తున్న ఏర్పాట్లపై పిపిటి ద్వారా వివరించారు. అడిషనల్ ఎస్పి యుగంధర్ బాబు మాట్లాడుతూ క్యూ లైన్లలో భక్తులు ఇబ్బంది పడకుండా తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. దాదాపు 3 వేల పోలీసు సిబ్బందితో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.

### రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కార నిమిత్తం క్షేత్రస్థాయిలో
## పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రామాపురం జనవరి 22 సూర్య న్యూస్** రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కార నిమిత్తం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రామాపురం



మండలంలో జరిగిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన కొన్ని అర్జీలను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా బుధవారం ఉదయం రామాపురం మండలాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రెవిన్యూ సదస్సులలో వచ్చిన అర్చీల పరిష్కారాల గురించి రామాపురం మండల తాసిల్దార్ కు తగు సూచనలు చేశారు.

### ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోరి వికాసం
## శిక్షణ కార్యక్రమం

**సి.బెళగల్ జనవరి 22 సూర్య న్యూస్ :** మహిళ శిశు సంక్షేమ శాఖ కోడుమూరు ప్రాజెక్టు పరిధిలోని సి బెళగల్ మండలంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కిషోరీ వికాసం ఫేజ్ -2 శిక్షణ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించారు. కొడుమూరు ఐసిడిఎస్ సిడిపిఓ ఎన్ వరలక్ష్మి ఆదేశాలతో ఈశిక్షణ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. కౌమార బాలికల సమస్యలు ఆరోగ్యవంతమైన అలవాట్లు, పోషణ అవసరాలు, పిల్లల సంరక్షణ, బాలికల నైపుణ్యాలు పెంపొందించడం ట్రాఫికింగ్, బ్యాడ్ టచ్ గుడ్ టచ్ గురించి తెలియజేశారు. కిశోరి వికాసం శిక్షణా కార్యక్రమము సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ జ్యోతి మరియు ఎంఈఓ 2 అద్దాం భాష, అంగన్వాడి సూపర్వైజర్లు మల్లేశ్వరి,పద్మావతి, విజయలక్ష్మి, సుజాత, మండలంలోనీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మాట్లాడారు ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య, సీసీలు గ్రామ మహిళా సమైక్య సభ్యులు సచివాలయంలోని మహిళా పోలీసులు వెల్ఫేర్ సెక్రటరీలు, హెల్త్ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.



### అర్హత కలిగిన ప్రతీ పేదవాడికి...
# స్వంత ఇల్లు అందించడం ముఖ్యమంత్రి ఆశయం

**మార్చిలో లక్ష ఇళ్ళు పూర్తిచేసి, లబ్దిదారులకు గృహప్రవేశాలకు ఇళ్ల తాళాలు అందిస్తాం**

**ఎన్టీఆర్ గృహ లేఔట్ లలో మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి**

**రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి**

**ఏలూరు బ్యూరో జనవరి 22 సూర్య న్యూస్ :** రానున్న 5 సంవత్సరాలలో రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతీ పేదవానికి ఇల్లు అందించాలన్న ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని, మార్చి లో లక్ష గృహాల నిర్మాణాలను పూర్తిచేసి, లబ్దిదారులకు ఇంటి తాళాలు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపడతారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.ఏలూరు మండలం పోణంగిలో ఎన్టీఆర్ గృహ లేఔట్ ను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, గృహ నిర్మాణ అధికారులతులతో కలిసి మంత్రి పరిశీలించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుగుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ ఇళ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, త్రాగునీరు, డ్రైనేజి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా లేఔట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన ప్రతీ నిరుపేదకు స్వంత గృహం అందించాలన్న ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారని, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. మార్చ్ లోగా రాష్ట్రంలో లక్ష గృహాల నిర్మాణాలను పూర్తి చేసి, లబ్ధిదారులకు తాళాలు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపట్టనున్నారన్నారు .పోణంగి లేఔట్ లో 7035 గృహాలకు గాను, 5667 మంది లబ్దిదారులకు మంజూరు పత్రాలను మంజూరు చేయడం జరిగిందన్నారు.ఎన్టీఆర్ గృహ లేఔట్ లలో మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలనీ, లబ్ధిదారులు గృహప్రవేశాలకు అనుగుణంగా గృహాలు సిద్ధం చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు. లేఔట్ లో పనుల నిమిత్తం ఇసుక కొరత లేకుండా వారం రోజుల్లో లేఔట్ లో స్టాక్ పాయింట్ ను ఏర్పాటు చేస్తామన్నారు. 80 శాతానికిపైగా నిర్మాణపనులు పూర్తయిన గృహాలను పూర్తిచేయడంలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోణంగి లేఔట్ లో మార్చ్ నాటికి రెండు వేల గృహాలు సిద్ధంచేయాలని మంత్రి గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. లేఔట్లలోని గృహాలకు విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజి పనులను కాంట్రాక్టర్లు నిర్దేశించిన సమయంలో పూర్తిచేసేలా





అధికారులు పర్యవేక్షించాలన్నారు. పనులు పూర్తికావడంతో అధికారుల పర్యవేక్షణ లోపం ఉంటె సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని మంత్రి హెచ్చరించారు.ఏలూరు నియోజకవర్గంలో సుమారు 25 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని పట్టుదలతో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కృషి చేస్తున్నారన్నారు. ఇళ్ల నిర్మాణానికి డ్వాక్రా మహిళలకు ఇచ్చే రుణాన్ని 35 వేల రూపాయల నుండి లక్ష రూపాయలకు పెంచే అంశాన్ని, అదే విధంగా ఎస్.సి., ఎస్టీలకు గృహ నిర్మాణానికి 50 వేలు, 75 వేల రూపాయలు అదనంగా అందించే విషయాన్నీ ముఖ్యమంత్రి పరిశీలిస్తున్నారన్నారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు 2026, డిసెంబర్ నాటికి ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలని, లేనియెడల గృహ మంజూరు రద్దు చేయడం జరుగుతుందన్నారు. కావున లబ్ధిదారులు తమ గృహాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసుకోవాలని మంత్రి కోరారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం పేదలకు గృహాల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను పట్టాలెక్కించి త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నదని, ఎన్టీఆర్ గృహ లేఔట్లలో మౌలిక సదుపాయాలు వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఆర్టీసీ విజయవాడ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, తహసీల్దార్ శేషగిరిరావు, స్థానిక కార్పొరేటర్లు ప్రభృతులు పాల్గొన్నారు.

**కొమడవోలు లేఔట్ ను పరిశీలించిన మంత్రి పార్థసారథి..**
అనంతరం కొమడవోలులోని ఎన్టీఆర్ గృహ లేఔట్ ను మంత్రి పార్థసారథి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ లేఔట్ లో విద్యుత్, మంచినీరు, డ్రైనేజి లు ఏర్పాటు చేయాలనీ కోరారు. లేఔట్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. తమ లేఔట్ లో గృహ నిర్మాణ మెటీరియల్ ను కొందరు దుండగులు దొంగతనాలు చేస్తున్నారని ఫిర్యాదు చేయగా, కొమడవోలు ఎన్టీఆర్ గృహ కాలనీలో దొంగతనాలు నివారించడానికి పోలీస్ పెట్రోలింగ్ చేయాలనీ మంత్రి ఆదేశించారు. కొమడవోలు లేఔట్ లో మార్చ్ నాటికి 1500 గృహాలు పూర్తి చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు.

# ప్రమాదకరంగా గంజహల్లి ప్రధాన రహదారి..!

**డ్రైనేజీ లేక రోడ్డుపై నిలిచిన మురుగునీరు**

**జనసేన ఇంఛార్జి ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషిచేస్తాం:గానిగ బాషా**

**గోనెగండ్ల జనవరి 22 సూర్య న్యూస్** మండల కేంద్రం నుంచి గంజహల్లి గ్రామానికి ప్రతిరోజూ రాకపోకలు నిర్వహించే ప్రధాన రహదారిపై మురుగునీరు నిలిచి గుంతలుగా



ఏర్పడి రోడ్డు అస్తవ్యస్తంగా తయారైందనీ స్థానికులు జనసేన నాయకులకు ఇచ్చిన సమాచారం మేరకు బుధవారం రోజు జనసేన నాయకులు గానిగ బాషా, మాలిక్, ప్రధాన రహదారిపై నిలిచిన నీటిని రోడ్డుపై ఉన్నా గుంతలను పరిశీలించారు, అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డుకు సమీపంలోని కాలని వాసులకు డ్రైనేజీ కాలువ లేక మురుగు నీరు ప్రధాన రహదారిపై నిలిచి పోవడంతో ద్విచక్ర వాహన దారులు రాత్రి వేళల్లో ప్రమాదాల బారిన పడుతున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు, అదేవిధంగానే మార్చి నెలలో మహాత్మా బడేసాహెబ్ తాత ఉరుసు మహోత్సవం కోసం ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు లక్షల్లో వస్తారనే విషయాన్ని గ్రహించి గుంతలను పూడ్చేందుకు చర్యలు చేపట్టేలా మరియు కాలని వాసులు డ్రైనేజీ కాలువ లేక ఎదుర్కుంటున్న సమస్య పరిష్కారం కోసం ఎమ్మిగనూరు జనసేన పార్టీ ఇంఛార్జి రేఖగౌడ్ సహకారంతో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషిచేస్తామన్నారు, ఈ కార్యక్రమంలోజనసేన నాయకులు సుబాన్, ఉత్తేజ్, ఉస్మాన్ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ఆధ్వర్యంలో

# టైలర్లకు శిక్షణ కార్యక్రమం

**పులివెందుల జనవరి 22 సూర్య న్యూస్:** నేషనల్ అకాడెమి ఆఫ్ కన్స్ట్రక్షన్, ఆంధ్రప్రదేశ్ వారు పులివెందుల లోని నాక్ ట్రైనింగ్ సెంటర్ నందు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన



ఆధ్వర్యం లో కొత్తగా దర్జీ టైలర్ లకు శిక్షణా కార్యక్రమం ప్రారంభించబడింది అని అసిస్టెంట్ డైరెక్టర్ య0. రాకేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణకు 25మంది లబ్ది దారులు హాజరవుతున్నారు, శిక్షణ అనంతరం వీరికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ధ్రువీకరణ పత్రం మరియు ఉపకారవేతనం తోపాటు టూల్ కిట్ అందించబడుతుంది, నాక్ నందు ప్రధాన మంత్రి విశ్వ కర్మ యోజన ద్వారా ధోబీ(చాకలి), కార్పెంటర్(చెక్కపని), తాపీ మేస్త్రి మరియు బార్బర్(మంగలి) లబ్ది దారులకు కూడా శిక్షణ ఇవ్వటం జరుగుతుందినీ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన కార్యక్రమానికి దరఖాస్తు చేసుకొని ధ్రువప్రతం కలిగిన వారు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కావాలని తెలియజేశారు, అంతే కాకుండా ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరు అయిన వారికి మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పించటం జరుగుతుంది,కావున పులివెందుల పట్టణ మరియు పరిసర ప్రాంతాలవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన అన్నారు, మరిన్ని వివరాలకు పులివెందుల లోని నాక్ శిక్షణా కేంద్రాన్ని సంప్రదించగలనీ అసిస్టెంట్ డైరెక్టర్, రాజేష్ తెలిపారు.

# కడపలో శ్రీరాముడి శోభాయాత్ర ప్రారంభం



**కడప జనవరి 22 సూర్య న్యూస్:** అయోధ్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో కడపలో బుధ వారం శ్రీరాముని శోభయాత్ర అత్యంత వైభవంగా ప్రారంభ మైంది, కడప నగరంలోని మున్సిపల్ మైదానం నుంచి శోభయాత్ర కడప నగరంలోని అన్ని ప్రధాన రహదారుల మీదుగా హౌసింగ్ బోర్డ్ శ్రీ కోదండ రామాలయం వద్దకు రాత్రి వరకు జరగనుంది, దారి పడుగున విచ్చేసిన భక్తులకు స్వచ్ఛందంగా అన్నప్రసాదాలు అందజేస్తున్నారు, ఈ శుభ యాత్రలో భక్తులందరూ జైశ్రీరామ్ అని నామంతో భక్తులు ముందు కదులుతున్నారు.

## జిల్లా ఎస్పీ రత్నాన్ని మర్యాదపూర్వకంగా కలిసిన

# నూతన డీఎస్పీ హేమంత్ కుమార్



**ధర్మవరం జనవరి 22 సూర్య న్యూస్** ధర్మవరం డీఎస్పీ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హేమంత్ కుమార్ ఎస్పీ చాంబర్ లో ఈరోజు జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.గతంలో తాడిపత్రి ట్రైనింగ్ డిఎస్పీగా పనిచేశారు ధర్మవరం సబ్ డివిజన్లో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించి అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్టు వేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్పీ గారు సూచించారు.

## జనసేనకు గాజు గ్లాసు గుర్తు రిజర్వ్ చేసిన ఎన్నికల సంఘం

**హర్షం వ్యక్తం చేసిన మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ -బండి**

**కృష్ణా బ్యూరో జనవరి 22సూర్య న్యూస్ :** జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో జనసేన ను చేర్చడం జనసేనకు



గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసిన సందర్భంగా బండి రామకృష్ణ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ కు అభినందనలు తెలియజే శారు బండిరామకృష్ణ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో 100శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సాధించిందని పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో, 2 లోక్ సభ స్థానాల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకుందని ఈ క్రమంలో జనసేన రికగ్నైజ్డ్ పార్టీగా నిలిచి, గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసుకొనడం జనసేన పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందనిరాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తగ్గి ఎలా నెగ్గాలో నిరూపించారని పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా తనదైన ముద్ర వేస్తూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి బాటలు వేస్తున్నారని రామకృష్ణ పేర్కొన్నారు.

## నేరాల నియంత్రణలో నంద్యాల జిల్లా పోలీసుల పనితీరును అభినందించిన

# డిజిపి ద్వారకా తిరుమల రావు

**నంద్యాల జిల్లా పోలీసు అధికారులతో ఆంధ్రప్రదేశ్ డీజీపీ ద్వారకా తిరుమల రావు సమీక్ష నిర్వహించారు**

**నేరాల నియంత్రణలో జిల్లా పోలీసుల పనితీరును అభినందించిన డిజిపి**

**ముమ్ముందు మంరింత స్ఫూర్తితో పనిచేయండి...జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితిని డీజీపీకి వివరించిన ఎస్పీ**

**నంద్యాల జనవరి 22 సూర్య న్యూస్:** నేరాల నియంత్రణలో నంద్యాల జిల్లా పోలీసుల పనితీరును అభినందనీయమైనదని డిజిపి ద్వారకా తిరుమల రావు అన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ డీజీపీ ద్వారకా తిరుమలరావు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో నేరాల పరిస్థితిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా డీజీపీ ద్వారకా తిరుమలరావు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయానికి రాగానే కర్నూలు రేంజ్ డి ఐ జి కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.అనంతరం జిల్లా సాయుద బలగాలనుండి గౌరవ వందనం స్వీకరించారు. ఆనంతరం సమీక్షా సమావేశంలో ముందుగా జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా నంద్యాల జిల్లాలో నేరాల నియంత్రణకు తీసుకున్న చర్యల గురించి డీజీపీ గారికి వివరించారు. ఈ సంధర్భంగా డీజీపీ మాట్లాడుతూ వివిధ రకాల నేరాల నియంత్రణలో పోలీసు అధికారులు తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని,నేరాల నియంత్రణలో పోలీసు అదికారులు వారి సిబ్బంది కృషి అభినందనీయమని





ప్రశంసించారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా నేరాల సంఖ్య తగ్గిందన్నారు. ప్రస్తుతం నేరాలు అదుపులో ఉన్నాయన్నారు.ముఖ్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైబర్ నేరాలు,ముఖ్యమైన కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని, నేరాల నియంత్రణకు ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు తీసుకోవా లన్నారు. నిబద్ధతగా పనిచేసి జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షించాలని ఆదేశించారు.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ఆసాంఘిక శక్తులను అడ్డుకునేందుకు టెక్నాలజీని ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో డ్రోన్స్, సీసీ కెమెరాలు వాడుతున్నామన్నారు.నేరాలు జరిగే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరస్తులను కనుగొనడం జరుగుతుందని మరియు జిల్లాలో ఫింగర్ ప్రింట్ యూనిట్ బలోపేతం చేయడం ద్వారా వివిధ రకాల కేసులలో నేరస్తులను కనుగొని కేసులను ఛేదించడం జరిగిందని తెలియజేశారు. క్రైమ్ డిటెక్షన్ లో సిసి ఫుటేజ్ ఆధారాలు చాలా కీలకపాత్ర పోషిస్తాయని, వీటి కోసం రాష్ట్రంలో 18 వేల సిసి కేమరాలను ఏర్పాటు చేశామన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా లక్ష కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, నంద్యాల ఏస్ డి పి ఓ మంద జావళి ఆల్ఫోన్స్ డీఎస్పీలు రవికుమార్,శ్రీనివాస్ జిల్లా ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# నీటి పంపిణీలో కృష్ణా బోర్డు నిర్ణయం పై హర్షం

**కాంగ్రెస్ నేత తిరుపాల్ రెడ్డి**

**పులివెందుల జనవరి 22 సూర్య న్యూస్:** ఉభయ తెలుగు రాష్ట్రాలకు నీటి పంపిణిలో కృష్ణా నది యాజమాన్య బోర్డ్ తీసుకున్న నిర్ణయం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి



తిరుపాల్ రెడ్డి,శివలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాల నీటి వాటాలో తమ రాష్ట్రానికి కూడా సగం వాటా అంటే 50శాతం నీళ్లు కావాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా బోర్డు దృష్టికి తీసుకెళ్లింది అన్నారు. ఈ విషయమై హైదరాబాద్ జల సౌధలో మంగళవారం ఇరు రాష్ట్రాల ముఖ్య అధికారులతో చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. సమావేశంలో పాతపద్దతిపైనే ఆంధ్రప్రదేశ్ కు 66శాతం (512టిఎమ్ సిలు) అలాగే తెలంగాణకు 34 శాతం (299 టిఎమ్ సిలు)జలాలను కేటాయిస్తామని కృష్ణా బోర్డు వెల్లడించడం హర్షనీయమన్నారు, గతంలో కూడా ఇదే విషయాన్ని బచావత్ ట్రిబ్యునల్ స్పష్టం చేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు వచ్చేవరకు పాత పద్ధతిని నీటి కేటాయింపులు చేస్తామని బోర్డు స్పష్టం చేయడం అభినందనీయమన్నారు.

## దివంగత ఉపాధ్యాయురాలు సాయి చంద్రకు

# ఏపీటీఎఫ్ ఘన నివాళి

**తాళ్ళపూడి జనవరి 22 సూర్య న్యూస్ :** మండల పరిషత్ వేగేశ్వరపురం జూనియర్ బేసిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని తైలం సాయిచంద్ర శనివారం అనారోగ్యంతో మృతి



చెందారు ఈ నేపథ్యంలో తాళ్లపూడి మండలం ఏపీటీఎఫ్ యూనియన్ సభ్యు లు బుధవారం వేగేశ్వరపురం లోని వారి ఇంటికి వెళ్లి సాయిచంద్ర చిత్ర పటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు సాయిచంద్ర సోదరుణ్ణి ఓదార్చి ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఏపీటీఎఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు మాట్లాడుతూ సాయిచంద్ర చాలా మంచి ఉపాధ్యాయిని అని, ఏ పాఠశాలలో పనిచేసినా అంకితభావంతో పని చేసి ఎంతో మంది పిల్లలను తీర్చి దిద్దారని ఇంకా సర్వీసు ఉండగానే అకస్మాత్తుగా కుటుంబాన్ని , ఉపాధ్యాయులను విడిచి వెళ్లడం చాలా బాధాకరమని అన్నారు మండల అధ్యక్షులు రఘువీర శాస్త్రి మాట్లాడుతూ యూనియన్ పక్షంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు మండల ప్రధాన కార్యదర్శి యాదం శంకరం మాట్లాడుతూ సాయిచంద్ర ఏపీటీఎఫ్ యూనియన్ కు చేసిన సహకారం కొనియాడదగినదని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రాజారత్నం, కనకదుర్గ, కార్యదర్శులు జి వి కె రాజు, జిల్లా కౌన్సిలర్ పూనెం వెంకట కృష్ణ మోహన్, సభ్యులుగొల్లపల్లి కృష్ణ తదితరులు ఉన్నారు.

# ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

**పులివెందుల జనవరి 22 సూర్య న్యూస్:** పట్టణంలోని ముద్దనూరు రోడ్డు లో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా మారింది, ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ఏర్పాటు చేసిన ప్రహరీ గోడ పడిపోయింది ట్రాన్స్ ఫార్మర్ కోసం ఏర్పాటు చేసిన దిమ్మె కూడా నెర్రలు చీలి



కూలిపోయేందుకు సిద్ధంగా ఉంది ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని స్థానికులు ఆందోళన చెందుతున్నారు, విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్ ఫార్మర్ చుట్టుపహరి గోడ ఏర్పాటు చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.


# రేపే జిల్లా బాస్కెట్ బాల్ జట్టు ఎంపికలు



**కర్నూలు జనవరి 22సూర్య న్యూస్** ఈనెల విజయవాడలో 28 నుంచి 31 వరకు జరగబోయే మొదటి రాష్ట్రస్థాయి 23 సంవత్సరాల లోపు బాలుర మరియు బాలికల బాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొనే కర్నూలు జిల్లా జట్టు కోసం ఈ నెల 23 వ తేదీన డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ బాస్కెట్ బాల్ క్రీడా ప్రాంగణంలో సాయంత్రం 5 గంటలకు జిల్లా జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి భాను ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంపికలకు వయస్సు ధ్రువీకరణ పత్రంతో హాజరు కాగలరని తెలిపారు. ఇతర వివరములకు 9985161007 నెంబర్లో సంప్రదించగలరు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు

**తాళ్ళపూడి జనవరి 22 సూర్య న్యూస్ :** జాతీయఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్లు మరియు ప్రజాస్వామ్య విలువలుపై వ్యాసరచనపోటీలు మండలం లోని వివిధ జిల్లా పరిషత్ మరియు ప్రభుత్వ



హై స్కూల్స్ నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నియోజక వర్గ స్వీప్ కోఆర్డినేటర్ జోడాల వెంకట్ ఆధ్వ ర్యంలో విజేతలందరినీ నిర్ణయించి వారికి రేపు మధ్యాహ్నం నియోజకవర్గ స్థాయిలో ఇదే అంశంపై పోటీ నిర్వహించబడుతుందని ఆయన అన్నారు కావున ప్రతి స్కూల్ నుంచి మొదటి ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులు అందరూ రేపు కోవ్వూరులోని ఏబీఎన్ డిగ్రీ కాలేజ్ నందు నియోజవర్గ స్థాయి పోటీ జరుగుతుందని అందరూ పాల్గొనేలా చూడాలని ప్రధానోపాధ్యాయులందరినీ కోరడం జరిగింది అని జోడాల అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుబ్బలక్ష్మి, టీచర్లు ప్రవీణ్ రాజకుమారి, మణి కుమారి పాల్గొన్నారు.

# పెనుమల్లి గ్రామంలో పెద్ద ఎత్తున మట్టి త్రవ్వకాలు...!

**అనుమతులు లేని త్రవ్వకాలపై ఎమ్మెల్యే ఎలా స్పందిస్తారో వేచి చూద్దాం...?**

**కృష్ణా బ్యూరో జనవరి 22 సూర్య న్యూస్ :** అనుమతులు లేకుండా మట్టి త్రవ్వకాలు చేపట్టిన బయటకు తరలించిన చర్య



ఉంటుందని జిల్లా ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేసిన మట్టి మాఫియా తన పని తను చేసుకో పోతుంది.కానీ అధికార యంత్రాంగం అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంటుంది.రాజకీయ అండదండలతో అధికారుల పలుకుబడిలతో మట్టి మాఫియా పెద్ద ఎత్తున త్రవ్వకాలను చేపట్టి టిప్పర్లతో బయటకు తరలిస్తున్న పరిస్థితి కృష్ణా జిల్లా పెడన మండలం పెనుమల్లి గ్రామంలో చోటు చేసుకుంది.చెరువు త్రవ్వకాలను ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టి పెద్ద ఎత్తున టిప్పర్లతో మట్టిని బయటికి



తరలిస్తున్న పరిస్థితి నెలకొన్న ఆ ప్రాంత రెవిన్యూ యంత్రాంగం సంబంధిత శాఖ అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఒక పేదవాడు గుప్పెడు మట్టి బయటికి తరలించాలన్న అధికారుల అనుమతులు కావాలని అధికారులు హడావుడి చేయడం ఆ వ్యక్తిపై చర్య తీసుకోవడం జరుగుతుంది. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా త్రవ్వకాలు పెద్ద ఎత్తున చేపట్టి టిప్పర్ల సహాయముతో బయటికి తరలిస్తుంటే నోరు ఇప్పని పరిస్థితి ఆ ప్రాంతంలో నెలకొంది...! అంటే మట్టి మాఫియా ఎంత



పలుకుబడి కలిగిన వారో అర్థమవుతుంది.స్థానిక ప్రజలు ఎవరైనా మాట్లాడితే వారి నోరు మూపించే పరిస్థితి నెలకొం టుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికార యంత్రాంగం మట్టి త్రవ్వకాలకు అనుమతులు ఉన్నది లేనిది విచారించి ఎలాంటి అనుమతులు లేకుండా త్రవ్వకాలు చేపట్టి బయటికి తరలిస్తున్న వారిపై చర్య తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

### ఈనెల 24న నిర్వహించబడే పరిటాల రవీంద్ర వర్ధంతిని

# విజయవంతం చేయండి

### టిడిపి నాయకులు

**ధర్మవరం జనవరి 22 సూర్య న్యూస్** ధర్మవరం ఈనెల 24న నిర్వహించబడే పరిటాల రవీంద్ర వర్ధంతిని విజయవంతం చేయాలని టిడిపి నాయకుల పేర్కొన్నారు. ఈ



సందర్భంగా వారు టిడిపి కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో 1989–1994 మధ్యకాలంలో సామాన్యులు జీవించే పరిస్థితులు లేకపోవడంతో పాటు మహిళలు కూడా స్వేచ్ఛగా బయటకు వచ్చే పరిస్థితి కూడా లేదని, ఆ సమయంలో పరిటాల రవీంద్ర వల్లే ధర్మవరం ప్రశాంత వాతావరణము నెలకొల్పడం జరిగిందని తెలిపారు. పరిటాల రవీంద్ర ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపి శాంతి ను నెలకొల్పడం జరిగిందన్నారు. ఇలాంటి మహనీయ వ్యక్తి వర్ధంతి వేడుకలను టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తూ పలు సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమితం కాటమయ్య.నాయకులు చికిచెర్ల ఓబి రెడ్డి.చింతలపల్లి మహేష్ చౌదరి. మద్దిలేటి.పని కుమార్. పురుషోత్తం గౌడ్. నాగూరు హుస్సేన్.పోతుకుంట లక్ష్మన్న.చింతపులుసు పెద్దన్న.బొట్టు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### సబ్ స్టేషన్ల నిర్మాణంతో..

# విద్యుత్ సమస్యకు పరిష్కారం

**: ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ**

**హిందూపురం జనవరి 22 సూర్య న్యూస్** హిందూపురం నియోజకవర్గం లో నూతనంగా నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్లో తో విద్యుత్ సమస్య పరిష్కారానికి మార్గం చూపుతుందని



ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందూపురం రూరల్ పరిధిలోని గొల్లపురం. కిరికెర గ్రామాలలో బుధవారం నూతన సబ్ స్టేషన్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ. వేదమంత్రాలతో భూమి పూజ గావించి పనులు ప్రారంభించారు. జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నూతన విద్యుత్ సంస్కరణాలు తీసుకురావడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నివాస ప్రాంతాలకు .వ్యవసాయ రైతులకు. పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్తు తో పాటు సబ్సిడీలు కూడా అందించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కనీస మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్య త ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పూలమాలలు వేసి శాలువా లు కప్పి సన్మానం చేశారు. గొల్లపురం గ్రామంలో టిడిపి నాయకులు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు గజమాల తో సత్కరించి జై బాలయ్య జై జై బాలయ్య అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు మాజీ జెడ్పిటిసి కే ఆదినారాయణప్ప, సర్పంచులు మల్లప్ప, మూర్తి. కిరికెర మాజీ సర్పంచ్ రాము. గొల్లపురం టిడిపి నాయకులు ఈ సదాశివ, సోమశేఖర్,తిమ్మప్ప,హెచ్ నరసింహులు , కేకే శివ, సురేష్, రంగధామప్ప,శ్రీరాములు, పి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షుని కలిసిన బిజెపి నాయకులు


### ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ మెంబర్ పూజారి లక్ష్మీదేవి



**పామిడి జనవరి 22 సూర్య న్యూస్** జిల్లా అధ్యక్షుడు కొనుకొండ రాజేష్ నూత నంగా ఎన్నికైనటువంటి జిల్లా అధ్యక్షుడిని బుధవారం పామి డి ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కష్టపడిన వారికి కచ్చితంగా న్యాయం జరిగింది నాయకులు వస్తుంటారు పోతుంటారు పార్టీ నమ్ముకోండి పనిచేయండి అందరికీ మంచి జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు

**గుంతకల్లు జనవరి 22 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని కొంగనపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి ఊరు దేవర జరుగుతున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్





ని కొంగనపల్లి తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ఆహ్వానించారు. అందులో భాగంగానే బుధవారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేందర్ గౌడ్ కొంగన పల్లి గ్రామానికి ఊరు దేవరకు వచ్చినందుకు ఆ గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం పలికారు. గతంలో జితేంద్రగౌడ్ కుటుంబం అంటే నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో అభిమానులు ఉన్న గుంతకల్లు మండలంలో ఎప్పటికీ తెలుగుదేశం పార్టీలో ఆర్ జితేంద్ర గౌడ్ కుటుంబం మాత్రమేనన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది కష్టపడిన వారందరికీ గతాన్ని మరిచి అందరికీ మంచి రోజులు వస్తాయన్నారు. ఏది ఏమనగా ముఖ్యంగా మా కుటుంబాన్ని ఆదరించి మమ్మల్ని ఆహ్వానించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హెల్త్ సెంటర్ అభివృద్ధికి సహకరిస్తా

**ఆలమూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆలమూరు జనవరి 22 సూర్య న్యూస్ :** ఆలమూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి సహకరిస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.గురువారం ఆలమూరు గ్రామంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు.ముందుగా ఆసుపత్రిని పరిశీలించిన సత్యానందరావు రోగులను పరామర్శించి అందే వైద్య సాయం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యం సేవల కోసం గైనకాలజిస్టు అవసరమని ఎమ్మెల్యేను కోరడంతో తక్షణమే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే ఆసుపత్రికి అవసమైన మందులు కొనుగోలు





చేయాలని,కంప్యూటర్ సిస్టం,ఫైల్స్ భద్రత కోసం బీరువాలు,ఇన్వర్టర్ కు బాటరీ వంటి పరికరాల కోసం సమావేశంలో పెట్టిన తీర్మానాన్ని ఆమోదించారు.వాటి పూర్తి చేసే భాద్యత అభివృద్ధి కమిటీ చూసుకోవాలని సత్యానందరావు సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆద్వర్యంలో

# నిరసన కార్యక్రమం

**హిందూపురం జనవరి 22సూర్య న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆదేసాల మేరకు సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు





యం.యచ్. ఇనాయతుల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట సత్యం హిందూపురం అసెంబ్లీ కో ఆర్డినేటర్ యం.ఇ. కిఫాయతుల్లా ఆధ్వర్యంలో పుట్టపర్తిలో బుధవారంజై బాపూజీ, జై భీమ్ , జైసంవిధాన్ అనే కార్ర్యమం ఘనంగా పాదయాత్రతొ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమం పుట్టపర్తిలోని హనుమాన్ దేవాలయం నుండి బయలు దేరి గణేష్ సర్కిల్ వరకు పాదయాత్రగా కొనసాగింది. ఈ సంధర్బంగా డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశల వారీగా అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం, పుట్టపర్తి, పెనుకొండ, ధర్మవరం కదిరి అసెంబ్లీ నియోజకవర్గాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై విజయవంతంగా చేశారు.

### ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ స్థానానికి

# శేషగిరియే సరైనోడు

**- దళిత నాయకుల మూకుమ్మడి మద్దతు**

**హొళగుంద జనవరి 22 సూర్య న్యూస్:** ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ స్థానాన్ని చిన్నహ్యాట శేషగిరికే తప్పక కేటాయించాలని దళిత సంఘాల నాయకులు తదితరులు



డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో దళిత సంఘాల సీనియర్ నాయకులు బసప్ప, ఐటిడిపి హనుమంతు, మరియు వరాల వీరేష్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ స్థాయిలో దళితులు, అట్టడుగు అణగారిన వర్గాలకు బాసటగా నిలిచే చిన్నహ్యాట శేషగిరి పీడితుల పక్షాన ప్రజాగోంతుకై ఎన్నో విప్లవాత్మక ఉద్యమాలు చేశారన్నారు.ఆలూరు తాలూకా వ్యాప్తంగా నిష్కళంకితుడు, వివాదరహితుడు, అనుభవజ్ఞుడు, సుపరిచితుడు,కార్యదక్షుడు, రైతుబంధు, ప్రజాపక్షపాతిగా ఆలూరు అభివృద్ధికి అహర్నిశలు తపించే రాజకీయ కోవిదుడు రాజకీయ రంగ ప్రవేశం నుంచి నేటి వరకు కూడా తెలుగుదేశం పార్టీయే తన కుటుంబంగా ఆలూరులో పార్టీ పునర్ వైభవం కోసమే గత 26 సంవత్సరాలుగా పట్టు విడవని విక్రమార్కుడై పాటుపడుతున్న చిన్నహ్యాట శేషగిరి నిబద్ధత, సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.అయితే ఆలూరు నియోజకవర్గంలోని ప్రతి మండల వాసులు కూడా మార్కెట్ యార్డ్ చైర్మన్లుగా అవకాశం పొందినప్పటికీ అభివృద్ధికి అందనంత దూరంలో కర్ణాటక సరిహద్దు ప్రాంతంలోనున్న హొళగుంద మండలానికి ప్రతిసారి మొండి చెయ్యేమిగిలిందన్నారు.కావున ఈసారి తప్పకుండా హొళగుంద మండలానికి తగిన ప్రాధాన్యతనిస్తూ మాజీ ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు, మాజీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరికే నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు దేవన్న, రాజు దళిత యువ నాయకులు రాజేష్, అనిల్, నాగేష్ మరియు తదితర దళిత, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే బాలకృష్ణ చేతుల మీదుగా రూ.లక్ష ల

# సభ్యత్వం రశీదు అందజేత

**హిందూపురం జనవరి 22 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వం కార్యక్రమం హిందూపురంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ రూ. లక్ష ల చెక్కును చెల్లించి శాశ్వత సభ్యత్వం నమోదుచేసుకున్నారు. బుధవారం. నంద మూరి బాలకృష్ణ చేతులు మీదుగా సభ్యత్వ గుర్తింపు కార్డు అందుకున్నారు.ఈ




కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, పట్టణ అధ్యక్షులు డి ఇ రమేష్,వెంకటేష్, వెంకటలక్ష్మి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### శివాలయ అభివృద్ధికి సహకరించాలని

# ఎమ్మెల్యేకు వినతి

**హిందూపురం జనవరి 22సూర్య న్యూస్** స్థానిక హిందూపురంనియోజకవర్గం పరిధిలోని గొల్లాపురం గ్రామంలో వెలిసిన అతి పురాణతమైనశివాలయం అభివృద్ధి కోసం తమ వంతు సహకరించాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు వినతి



పత్రం సమర్పించిన ఆలయ ధర్మకర్త చంద్రశేఖర్ రెడ్డి, ఈ సందర్భంగా గొల్లపురం గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ భూమి పూజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ను ప్రత్యేకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు, ఎంతో చారిత్రక చరిత్ర గల శివాలయాన్ని దాతల సహకారంతో కోటి 50 లక్షల రూపాయలతో ఆలయ పునర్నిర్మాణం, కళ్యాణ మండపం, నాగదేవత ఆలయం నిర్మించడం జరిగిందని ఇంకా జరగాల్సిన అభివృద్ధి ఉందని వినతిలో పేర్కొన్నారు, ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే వినతి పత్రంలో ఉన్న అంశాలను చదివి సంబరపడ్డారు, భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు.

# దోమలు బాబోయ్ దోమలు..!

**చీకటి పడితే చాలు దోమల బెడద...హడలిపోతున్న గ్రామస్తులు..!**


**రుద్రవరం జనవరి 22 సూర్య న్యూస్** ఏకాలానికి ఆ కాలపు పనులు అన్న పెద్దల మాటకు విరుద్ధంగా నేడు సమాజంలో జరుగుతుంది. నాటి చలికాలంలో దోమ తన రెక్కలను పోగొట్టుకొని మరణించడం అందరికీ తెలిసిన విషయమే. ఎండాకాలంలో అయితే వేడి దాటికి దోమ ఉండదనె విషయం అందరికీ తెలిసినదే. వీటికి విరుద్ధంగా ప్రకృతి వైపరీత్యమో, వాతావరణంలో తేడో మనకు తెలియదు గాని ప్రజలను ఎండాకాలం,వానాకాలం, చలికాలం ఏ కాలాలలో నైనా మిమ్ములను వదలమన్నట్లు దోమలు ప్రజలను పీక్కుతింటున్నాయి. రుద్రవరం మండలం కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో అన్ని గ్రామాల ప్రజలను దోమలు పిల్చేస్తున్నాయి. చీకటి పడితే చాలు హడలి పోవాల్సిందే నని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలోని అంతర్గత వీధుల పరిస్థితి దేవుడెరుగు కనీసం గ్రామంలోని ప్రధాన రహదారులలో కూడా దోమలు పీకేస్తున్నాయి. పగలు పూట బడులు ,గుడులు ప్రభుత్వ అధికారుల కార్యాలయంలోని అధికారులను వదలకుండా పీకేస్తున్నాయంటున్నారు అధికారులు. ఇలాగే కోట్లాది దోమలు రోజు రోజుకు వృద్ధి చెందుతూ గ్రామ ప్రజలను పీకేస్తూ ప్రజలు విష జ్వరాలకు గురి కాకముందే అధికారులు అప్రమత్తమై ప్రజలు దోమల భారీన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఉపముఖ్యమంత్రి మాటలు బేకాతర్..?

### గోకులం షెడ్లు నిర్మాణంలో కష్టపడిన వారికి ముందు చేయి..!

### నిబంధనకు విరుద్ధంగా గోకులం షెడ్లు..!...చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు..?

**పామిడి జనవరి 22 సూర్య న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వస్తే కష్టపడిన వారికి మంచి జరుగుతుందని ఉద్దేశంతో రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి మేగ్గు చూపి అఖండ మెజార్టీతో గెలిపించారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంతో చాకచక్యం గా వ్యవహరించి నిధులు తీసుకొస్తాడని ఉద్దేశంతో ఉప



ముఖ్యమంత్రి ఫవన్ కళ్యాణ్ కు పదవి తో పాటు పంచాయతీ శాఖ పలు కీలక శాఖలు అప్పగించారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాటలు ఎక్కడ తూచా తప్పకుండా వ్యవహరిస్తుంటే గుంతకల్లు నియోజవర్గం పామిడి మండలం పట్టణంలో మాత్రం పవన్ కళ్యాణ్ మాటలు భేకాతర చేశారని కష్టపడిన కార్యకర్తలు ఆరోపిస్తున్నారు వివరాల్లోకి వెళితే ఉపాధి హామీ పథకంలో ప్రతి గ్రామంలో రైతులకు ఉపయోగపడే గోకులం షెడ్లు పశువులు ఉన్న వారికే గోకులం షెడ్లు నిర్మానించాలని అధిష్టానం ఆదేశిస్తే మండలంలో మాత్రం కొన్ని గ్రామాలలో పశువులు లేకున్నా షెడ్లు నిర్మించారని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతి రైతుకు ఉపయోగపడే విధంగా షెడ్డు నిర్మాణం ఉంటుందని చెప్పారు పామిడి మండలంలో మాత్రం రైతులకు కాకుండా కష్టపడిన వారికి కాకుండా మాయమాటలు చెప్పే వారికే షెడ్లు నిర్మించారని ఆయా గ్రామస్తులు ఇంత అవినీతి జరుగుతున్న వీరిని అడ్డుకునే నాధుడు లేకుండా పోయారు దిక్కుతోచని పరిస్థితుల్లో కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎందుకంటే ఎవరికి ఏమి చెప్పినా మా మీదికి అధికారులు అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు బెదిరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ పవన్ కళ్యాణ్ పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నిబంధనలకు విరుద్ధంగా షెడ్లు నిర్మించిన అన్ని తెలిసిన కొంతమంది అధికారులు మాత్రం చూద్దాం చూడడంపై అనుమానాలకు తావిస్తోంది ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా గోగులం షెడ్లు నిర్మించిన వారిపై చర్యలు తీసుకొని రోజుల్లో కష్టపడిన కార్యకర్తకు గుర్తించి వారికి న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ఆక్రమణకు గురైన చెరువు పరిశీలన


**ఆలూరు జనవరి 22 సూర్య న్యూస్ :** ఆలూరు బస్టాండ్ సమీపంలో ఉన్న చెరువును గతంలో కొందరు ఆక్రమ దారులు చెరువును ఆక్రమించుకున్న విషయం తెలుసుకున్న



కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాలు, గ్రామ ప్రజలు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ బుధవారం చెరువును పరిశీలించారు. ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమణలు చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామన్నారు. ఆర్డీఓ వెంట ఆలూరు తహసిల్దార్ గోవింద్ సింగ్, మండల సర్వేయర్ అరుణ జ్యోతి, వీఆర్వో మహేంద్ర కుమార్ పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**దేవనకొండ జనవరి 22 సూర్య న్యూస్:** విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ అన్నారు.



స్థానిక మండల మానవ వనరుల కేంద్రం నందు మండల విద్యాశాఖ అధికారి తిమ్మారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి ల చేతుల మీదుగా ఏఐఎస్ఎఫ్ 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా రంగంలో అనేకంగా సమస్యలు నెలకొన్నాయని అన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం చదువుతున్న ప్రతి ఒక విద్యార్థికి తల్లికి వందనం అమలుచేసి సంవత్సరానికి 15,000 ఇస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక ఈ విద్యా సంవత్సరం కాకుండా, వచ్చే విద్యా సంవత్సరంలో తల్లికి వందనం అమలు చేస్తామని చెప్పడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో విద్యార్థులు అందరూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవడంలో భాగంగా బాగా చదివి, మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ క్యాలెండర్ ను ఆవిష్కరించిన వారిలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి భాస్కర్, కోశాధికారి సురేంద్ర, నాయకులు భరత్,బాలరాజు,మురళి,శంకర్, విశాలాంధ్ర పాత్రికేయుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తలమంచి లో పొలం పిలుస్తుంది

**కొడవలూరు జనవరి 22 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని తలమంచి దామేగుంట గ్రామాల్లో బుధవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి సుజాత పాల్గొని మాట్లాడారు. రైతులకు ఊరిలో ఎరువుల యాజమాన్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. రైతులు చిరు పొట్ట దశలో వరి ఉన్నప్పుడు పటాస్ ఎరువులు వాడుకోవాలని సూచించారు. వరి లో కాండం తొలిచి పురుగు ఆశించి ఉందని దాని నివారణకు కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు ఒక లెటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎన్ .ప్రసాద్, బి .లిఖిత, ఎంపీటీసీ మన్నేపల్లి శ్రీనివాసులు, స్థానిక నాయకులు గల్లా. కృష్ణయ్య, జొన్న. ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

# జనసేన డైరీని ఆవిష్కరించిన ఉదయభాను




**ఎన్టీఆర్ బ్యూరో జనవరి22 సూర్య న్యూస్** విజయవాడ గురునానక్ కాలనీలోని జనసేన పార్టీ కార్యాలయంలో సెంట్రల్ నియోజకవర్గం జనసేన నాయకులు పిల్ల శ్రీకాంత్ రూపొందించిన జనసేన పార్టీ డైరీని బుధవారం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సెంట్రల్ నాయకులు పిల్లా శ్రీకాంత్, బొర్రా రాజు,కుప్పాల శ్రీనివాస్,తాడి దుర్గారావు,నల్లారి సాయి నాగ్, కెంబురి క్రిష్ణ, పోకల సురేంద్ర బాబు, మట్టా క్రాంతి కుమార్, చిగుళ్ల దుర్గా ప్రసాద్ ,గన్ని రాము ,తాడి బెనర్జీ ,శంకరావు, సంపత్, చలమల శెట్టి ఉమా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి సమీక్షా సమావేశంలో పాల్గొన్న

# సామినేని ఉదయభాను

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 22 సూర్య న్యూస్ :** పెనములురు, తాడిగడప లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి , ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని



ఉదయభాను , బిజెపి జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ పశ్చిమ నియోజకవర్గ కార్పొరేటర్లు, మరియు ఇతర టిడిపి, జనసేన, బిజెపి, నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎన్డీయే కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి సారధ్యంలో ప్రత్యేక ప్రణాళిక తయారుచేయడం జరిగిందని, ఎన్డీయే కూటమి పార్టీల సమన్వయంతో రాబోయే రోజుల్లో పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన కార్పొరేటర్లు మరుపిల్ల రాజేష్, మహదేవ అప్పాజీ, అత్తులూరి పెద్దబాబు, బిజెపి కార్పొరేటర్లు నరేంద్ర, బుల్లా విజయ్ కుమార్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలంలో నాట్లు వేసిన 9వ తరగతి విద్యార్థులు పొలం పిలుస్తోంది

**: సంగెపు నాగేశ్వర రావు**

**రుద్రవరం జనవరి 22 సూర్య న్యూస్** రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన అగ్రికల్చర్ ట్రైనర్ జ్యోతి ప్రియ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ,వైస్ ప్రిన్సిపాల్ ,పి. డి శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం, సునీత మరియు, విద్యార్థినీ విద్యార్థులు వరి నాట్లు వేశారు. 9వ తరగతి విద్యార్థులకు బుధవారం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ మేరకు రుద్రవరం మండలంలోని తువ్వపల్లి గ్రామంలో విద్యార్థులు క్షేత్రస్థాయిలో పంటల నిర్వహణ గురించి పరిశీలన చేశారు. మొదట వరి పొలంలో నాట్లు వేసే విధానం, వరిసాగులో



ఉపయోగించే పద్ధతులు, ఎరువుల వినియోగం వంటి వాటి గురించి విద్యార్థులు ఆసక్తిగా రైతులను అడిగి తెలుసుకున్నారు. ఏవిధంగా నాట్లు వేసే విధానం,ఎలా పంటలు పండుతాయి, ఎలాజరుగుతుందో అవగాహన చేసుకోవడం, అలాగే వరితో పాటు రైతులు సాగు చేసే ఇతర పంటల గురించి పుస్తకంలో చదవడం కన్నా క్షేత్రస్థాయికి వచ్చి తెలుసుకోవడం చాలా బాగుందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థి క్షేత్రస్థాయిలో పంటల సాగు గురించి తెలుసుకోవడం ద్వారా మంచి అవగాహన వస్తుందని, అలాగే రైతుల శ్రమ ఏమిటో అర్థం అవుతుందని వారు పేర్కొన్నారు.

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి జనవరి 22 సూర్య న్యూస్** మండలంలోని కమలపాడు రోడ్డు లో గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో వెన్నుపూస రామాంజనేయులు రెడ్డి 2వ వర్ధంతి



సందర్భంగా ఆయన భార్య వెన్నుపూస నాగ సునీత, కుమారుడు హరినాథ్ రెడ్డి, కుమార్తె తన్మయి వీరి కుటుంబము అగాపే ఆశ్రమాన్ని ప్రేమించి మొదటి వర్ధంతి కి కూడా ఆశ్రమంలో అన్నదానం చేశారు. అలాగే 2వ వర్ధంతిని కూడా ఆశ్రమంలో చేయాలని, భోజనాలు ఏర్పాటు చేయించి, అగాపే ఆశ్రమంలో వారందరికీ అన్నదానం చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమం లోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

### యాడికి మండలంలో గ్రామసభలో నిర్వహించిన

# జెసి అష్మిత్ రెడ్డి



**యాడికి జనవరి 22 సూర్య న్యూస్** మండలంలోని నగరూరు, తూట్రాలపల్లి రామరాజు పల్లి, కొత్తపల్లి గ్రామాల నందు తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి గ్రామ సభలు నిర్వహించారు. జెసి అష్మిత్ రెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకుని సత్వరమే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య అధికారులు, పోలీసు అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మరియు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# వివిధ ప్రదేశాలలో బోరువెలు ప్రారంభించిన శాసనసభ్యులు

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 21 సూర్య న్యూస్ :** భక్తుల సౌకర్యార్థమై దేవస్థానం పలుచోట్ల బోర్బావులను వేయించడం జరిగినది. హాటకేశ్వరం వద్ద రెండు బోరుబావులు, దేవస్థానం



గో సంరక్షణశాల వద్ద ఒక బోరుబావి, రుద్రపార్కు వద్ద మరో బోరుబావి ఏర్పాటు చేయబడ్డాయి. భక్తులరద్దీ సమయాలలో ముఖ్యంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఉగాది మహోత్సవాలలో ఈ బోరుబావులు ఎంతగానో ఉపయోగపడుతాయి. కాగా గో సంరక్షణశాల వద్ద నెలకొల్పిన బోరుబావిని స్థానిక గౌరవ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందుగా సంప్రదాయబద్ధంగా పూజాదికాలు నిర్వహించబడ్డాయి. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు పి. మురళీబాలకృష్ణ, నీటిసరఫరా విభాగపు సహాయ ఇంజనీరు రాజేశ్వరరావు, నీటిసరఫరా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# రెగ్యులర్ ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి

**- ఎస్డిపిఐ డిమాండ్**

**హొళగుంద జనవరి 22 సూర్య న్యూస్:** మండలంలో రెగ్యులర్ ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఆలూరు అసెంబ్లీ ఎస్డిపిఐ నాయకులు హమీద్ ప్రధాన కార్యదర్శి సుభాన్ కార్యదర్శి సలాం లు డిమాండ్ చేశారు.



ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఎంపీడీవో విజయ లలితను కలిసి ఆధార్ సెంటర్ లేకపోవడం వల్ల ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో అన్న విషయాన్ని ఆమెకు తెలియపరచి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. మండలంలో రెగ్యులర్ ఆధార్ సెంటర్ లేకపోవడం వల్ల ఆధార్ కార్డు అప్డేట్ కోసం మండలంలోని ప్రజలు ఆలూరు ఆదోని తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని దీనివల్ల వారు రోజువారి ఉపాధిని సైతం కోల్పోతున్నట్లు వివరించారు. ఇందుకు స్పందించిన ఎంపీడీవో విజయ లలిత మండలంలో మూడు చోట్ల ఆధార్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో ముఖ్యంగా హొలగుంద సచివాలయం -3, హెబ్బటం చిన్న హేట తదితర సచివాలయాలలో రెగ్యులర్ ఆధార్ కార్డు సెంటర్ ను ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రజా సమస్య లను ఎప్పటికప్పుడు పరిశీలించి రెగ్యులర్ ఆధార్ కార్డు అప్డేట్ సెంటర్లను ఏర్పాటు చేయించినట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్డిపిఐ నాయకులు కార్యకర్తలు సలాం, మైఫూజ్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీ మైనారిటీ నాయకులు రహ్మతుల్లాని పరామర్శించిన

# జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్

**గోరంట్ల జనవరి 22 సూర్య న్యూస్** ఇటీవల అనారోగ్య రిత్యా ఆస్పిటల్ లోచికిత్స పొందిన అనంతరం గోరంట్ల పట్టణం లోని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న గోరంట్ల మండల వైయస్సార్



కాంగ్రెస్ పార్టీ మైనారిటీ యువ నాయకులు తోటాల అరీఫ్ వారి తండ్రి రహంతుల్లాని రాష్ట్ర మాజీ మంత్రి సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు & పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కే.వి.ఉషాశ్రీచరణ్ పరామర్శించారు, ఈ కార్య క్రమంలో ,పట్టణ కన్వీనర్ మేదర్ శంకర్,వీర నారాయణ రెడ్డి,నాగభూషణం రెడ్డి,రఘురామి రెడ్డి,పోతుల రామకృష్ణ రెడ్డి తో పాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

**22 మద్యం బాటిళ్లు స్వాధీనం**

**యాడికి జనవరి 22 సూర్య న్యూస్** మండలంలోని వేములపాడు గ్రామంలో అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందని సీఐ ఈరన్న తెలియజేశారు. వివరాల్లోకెళితే వేములపాడు గ్రామ క్రాస్ వద్ద బుధవారం మద్యం అమ్ముతున్న కొలిమి ఇస్మాయిల్ ను అరెస్టు చేసి అతని వద్ద ఉన్న 32 మద్యం బాటిళ్లు నాలుగు బీరు బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అతనిపైన కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని యాడికి మండల పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన యెడల వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే అసాంఘిక కార్యకలాపాల గురించి గానీ గొడవల గురించి కానీ సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కి గాని యాడికి పోలీస్ వారికి కానీ తెలియచేయాలని యాడికి సీఐ ఎం ఈరన్న తెలియజేశారు.

# సాగు ఖర్చులకు అనుగుణంగా పంట రుణాలు

**జిల్లా కలెక్టర్ డా జి లక్ష్మీశ**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 22 సూర్య న్యూస్** జిల్లా లో వివిధ పంటల సాగు ఖర్చులకు అనుగుణంగా రైతులకు పంట రుణాల మంజూరుకు మార్గదర్శకాల ప్రకారం పటిష్ట ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో రైతులు కీలక భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ సూచించారు. కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్-ఎన్టీఆర్ జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ (డీఎల్టీసీ) సమావేశం బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, ప్రగతిశీల రైతులు, బ్యాంకర్లు తదితరులు హాజరుకాగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ పంటలకు ఎకరా విస్తీర్ణానికి రుణ పరిమితి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్)పై ప్రతిపాదనల రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సాగు ఖర్చు, దిగుబడి విలువ అంచనాల ఆధారంగా నిర్ణయించాల్సిన రుణ పరిమితిపై వ్యవసాయం, ఉద్యాన, మత్స్య తదితర శాఖల అధికారులు తమ అభిప్రాయాలను సమావేశం ముందుంచారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ ద్వారా 2025-26కు గాను వరికి రుణ పరిమితి రూ 46 వేలు, మిరప (డ్రై)కు రూ 1,10,000, మిరప (ఇరిగేటెడ్)కు రూ 1,15,000, మామిడికి రూ. 42,500, ఆయిల్‌పామ్‌కు రూ 75 వేలు, పట్టు పురుగుల పెంపకానికి రూ 60,000 ఇలా వివిధ పంటలు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు రుణపరిమితిని ప్రతిపాదించడం జరిగిందని వివరించారు. రాష్ట్ర



ప్రభుత్వం వ్యవసాయ, అనుబంధ రంగాల రైతుల సంక్షేమానికి అమలుచేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఈ సందర్భంగా కలక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ సీఈవో శ్యామ్ మనోహర్, జీఎం రంగబాబు, అసిస్టెంట్ ఎల్డీఎం రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి విజయకుమారి, జిల్లా ఉద్యాన అధికారి బాలాజీ కుమార్, ప్రగతిశీల రైతులు నరసింహారావు, నాగేశ్వరరావు, అజయ్ కుమార్, పీఎస్ఆర్ ప్రసాద్, రాజశేఖర్, ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐవోబీ, యూకో తదితర బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

సూర్య



## డాకు మహారాజ్ విజయోత్సవ పండుగ వేడుకలకు హాజరైన సీని హీరో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ను మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కుటుంబ సభ్యులు


**పుట్టపర్తి :** అనంతపురం రామ్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన సినీ హీరో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నటించిన డాగ్ మహారాజు విజయోత్సవ పండుగ వేడుకలకు హాజరైన సీని హీరో ఎమ్మెల్యే బాలకృష్ణ ను పుట్టపర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కుటుంబ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ గారు నటించిన డాక్ మహారాజ్ చిత్రం ఎంతో అద్భుతంగా ఉందని కొనియాడారు .గతంలో భైరవద్వీపం , చెన్నకేశవరెడ్డి సమరసింహారెడ్డి ముద్దుల మామయ్య, వంటి కుటుంబ చిత్రాల్లో అద్భుతంగా నటించారని తెలిపారు. సినీ హీరో నందమూరి బాలకృష్ణ తండ్రి నందమూరి తారక రామారావు కు తగ్గ తనయుడు అన్నారు. భవిష్యత్తులో సినీ హీరో బాలకృష్ణ ప్రజలకు మంచి చిత్రాలను అందిస్తారని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణ గారు సినీ హీరోగా ఎన్నో సినిమాల్లో సమాజానికి తగ్గట్లుగా కథలను రూపొందించారని కొనియాడారు భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్లో సినీ రంగాన్ని అభివృద్ధి పరిచే విధంగా ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు .



# భూ కబ్జాలను అరికట్టి, పేదల ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి


**వ్యవసాయ కార్మిక సంఘం**

**పుట్టపర్తి** : పుట్టపర్తిలో విలువైన భూములను కబ్జాదారుల నుండి కాపాడి వాటిని పేదలకు ఇళ్ల స్థలాలుగా మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు బుధవారం నిరసన తెలియజేశారు. అనంతరం కొంతసేపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లు లేని నిరుపేదలు వ్యక్తిగత అర్జీలతో ఆర్డిఓ కార్యాలయం ముందు బైఠాయించారు. ఇటీవల పుట్టపర్తి రెవెన్యూ గ్రామ పొలంలో విలువైన భూములు కబ్జాలకు గురి అవుతున్నాయని అన్యాక్రాంతమవుతున్న భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వాటిని కేటాయించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు పెద్దన్న, కోశాధికారి వెంకటేష్ ఆర్డీవోను కోరారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ పుట్టపర్తి నగర పంచాయతీ పరిధి చుట్టుపక్కల గ్రామాలలో ఇల్లు లేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలు సొంత ఇళ్ళు , స్థలాల కోసం మండల తాసిల్దార్కు గతంలో 200 మంది వ్యక్తిగత అర్జీలతో దరఖాస్తులు అంద చేశారు. ఇప్పటివరకు తహసిల్దార్ సంబంధిత అధికారులను విచారణ తదుపరి చర్యల కోసం ఆదేశించలేదనీ. సంవత్సరాల తరబడి సొంత ఇల్లు , స్థలాల కోసం పేదలు ఎదురు చూస్తున్నారనీ వీరిలో అత్యధికులు దళిత , గిరిజన , వెనుకబడ్డ తరగతుల వారు. ఉన్నారని చెప్పారు. ఇటీవల కాలంలో గత పది రోజుల నుండి భూస్వాములు కబ్జాలు అరికట్టి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని దరఖాస్తు చేసుకున్న పేదలకు అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని , పత్రికల్లో వస్తున్న భూ కబ్జాల విషయాలను పరిశీలించామని అలాంటివి ఏమీ జరగలేదని ప్రాథమిక విచారణలో తేలిందని మరింత సమగ్ర విచారణ కోసం చర్యలు తీసుకొని ఎంతటి వారైనా ఉపేక్షించమని తెలిపారు. అనంతరం పేదల వ్యక్తిగత ఇళ్ల స్థలాల అర్జీలను తహసీల్దార్ వారికి ఇవ్వగా డిప్యూటీ తహసీల్దార్ 15 రోజులు తరువాత అర్జీల ఆధారంగా విచారణ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు రమాదేవి ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు ప్రమీల , సరస్వతి , నూర్జహాన్ , వెంకటరమణమ్మ , పార్వతి , రాధిక , సావిత్రి , చంద్రమోహన్ శశికళ తదితరులు పాల్గొన్నారు.



## గౌరపురంలో.....పశుఅరోగ్య వైద్య శిబిరం ఒబుల దేవర చెరువు

మండలంలో అల్లాపల్లి గ్రామపంచాయతీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొనేదేల పవన్ కళ్యాణ్ మరియు పసువర్ధక శాఖ మంత్రి అచ్చే 0నాయుడు , ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి, మాజి మంత్రి పల్లె రఘు నాథ్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా పశు వైద్య ఆరోగ్య శిబిరాలు గ్రామాల్లో ఏర్పాటు చేశారు. అందులో భాగంగా గౌరపూరం గ్రామంలో మంగళవారం రోజు ఉచిత పశు వైద్య శిబిరాలను వైద్యాధికారిప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆవులకు, గేదెలకు ,ఎద్దులకు వ్యాధి నిరోధిక టీకాలను తాపారు. నట్టల నివారణకు సైతం మందులు అందించారని, గొర్రెలకు మేకలకు నట్టల నివారణ ఉచితంగా అందజేశారు. ఈ వ్యాధి నిరోధక టీకాలు వేయడం వల్ల పశువులు గాని, గొర్రెలకు గాని, మేకల గాని అధిక శక్తిని ఇస్తుందని రైతులుకు తెలిపారు. ఈ కార్యమంలో పశు వైద్య సిబ్బందిజె. వి. ఓ. భాస్కర్,ఏ. హెచ్. ఏ. లు కల్యాణి, నరహరి కుమార్ ,సాయికుమార్ ,అశ్విన్ కుమార్ మరియు తెలుగు దేశం నాయకులు రమణ రెడ్డి, లక్ష్మి నరసప్ప, పోస్ట్ అంజినేయులు, అంజినప్ప, బొరు రమణ తదితరుల పాల్గొన్నారు



# నిరుద్యోగ యువతకు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు

**శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్**

**తిరుపతి, :** ఉన్నత చదువులు తిరుపతి పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు"శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్" వ్యవస్థాపక అధ్యక్షుడు లోకాచారి సురేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. 24వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 1-30 గంటలకు స్థానిక తనపల్లి క్రాస్ వద్దగల తాజ్ హోటల్ నందు ఇంటర్వ్యూలు జరుగుతాయని అన్నారు.దీనికోసం 18 నుంచి 28 సంవత్సరాలలోపు యువత అర్హులని, ముందుగా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డు,పదవ తరగతి మార్క్ లిస్ట్, ఇంటర్ మార్క్ లిస్ట్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలతో పాటు ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మొబైల్ నెంబర్ అవసరపడతాయన్నారు. కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాల కోసం అవసరమైన ఇంగ్లీష్, కార్పొరేట్ సంస్థలకు సంబంధించిన నైపుణ్యం (స్కిల్స్) అలాగే కంప్యూటర్ శిక్షణ ఉచితంగా 45 రోజులు పాటు ఇచ్చి,కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగం కల్పించబడుతుందని ఆయన వివరించారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే... ఏ పార్టీ వారినైనా ఉపేక్షించించేది లేదు

**- ఆలూరు జనసేన పార్టీ ఇన్చార్జి తెర్నేకల్లు వెంకప్ప**

**ఆలూరు (రూరల్ ), జనవరి 22 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో చెరువును ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఏ పార్టీ వారినైనా ఉపేక్షించేది లేదని ఆలూరు జనసేన పార్టీ ఇన్చార్జి వెంకప్ప హెచ్చరించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఆలూరు ఆక్రమణ కాపాడిన చెరువును పరిశీలించారు. ఆలూరు లోని 155 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆలూరు చెరువును గత ప్రభుత్వంలో కొందరు బడా నాయకులు ఆక్రమించుకుంటే జనసేన పార్టీ తరఫున వారిని అడ్డుకున్నామన్నారు. తాజాగా కొందరు అదే ఆలూరు చెరువులో ప్లాట్లు వేసేందుకు చెరువును ఆక్రమించే క్రమంలో రాళ్లు పాతారని, ఈ విషయం ఆ నోటా ఈ నోటా బయటికి పోకటంతో అధికారులు దీనిపై చర్యలు తీసుకున్నారని, అయితే ఆక్రమణలకు పాల్పడినవారు ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. చివరకు చెరువులో సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నిర్మించి ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రణాళికలు ప్రభుత్వానికి పంపుతున్నామని దీనిపై ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఉన్నత అధికారులకు ప్రణాళికలను సైతం సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ భూములను ఇలా ఎవరు పడితే వారు తమ ప్రభుత్వం ఉందని తమకు ఎవరు అడ్డు లేరని చెప్పుకుంటూ ప్రభుత్వ భూములను కబ్జాలకు గురి చేస్తే అలాంటి వారిపై తప్పకుండా కలెక్టర్ ఆర్డీవోలకు ఫిర్యాదు చేసి వారిపై శాఖా పరమైన చర్యలు చేపట్టేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల జనసేన నాయకులు కార్యకర్తలు రంజిత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# రెవెన్యూ అధికారులకు అధికారాల పంపిణీ పని విభజన పై అధ్యయనం

**అధ్యయనం చేసేందుకు గుంటూరు, కర్నూలు, చిత్తూరు జిల్లాల కలెక్టర్లతో సబ్ కమిటీ ఏర్పాటు:సిసిఎల్ఎ జయలక్ష్మి**

**కర్నూలు జనవరి 22 సూర్య న్యూస్** జిల్లాల పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి,సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి,తహశీల్దార్లకు అధికారాల పంపిణీ, పని విభజనను, బాధ్యతలను రివైజ్ చేయాల్సి ఉందని,ఈ అంశాన్ని అధ్యయనం చేసేందుకు గుంటూరు, కర్నూలు, చిత్తూరు జిల్లాల కలెక్టర్ లతో సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని సిసిఎల్ఎ జయలక్ష్మి పేర్కొన్నారు.విజయవాడ నుండి జిల్లా కలెక్టర్లతో సిసిఎల్ఎ ఈ అంశంపై గుంటూరు, కర్నూలు, చిత్తూరు జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిసిఎల్ఎ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జేసీ, డీఆర్ఓ, సబ్ కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్ల స్థాయిలో అధికారాల పంపిణీ, పని విభజన, బాధ్యతలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సబ్ కమిటీ లో ఉన్న గుంటూరు, కర్నూలు, చిత్తూరు జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఇంచార్జి డిఆర్ఓ బికె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





## వరుసగా గొలుసు చోరీలకు పాల్పడ్డ బైక్ దొంగలను పట్టుకునేందుకు జాతీయ రహదారిపై పోలీసులు జల్లెడ

**రాజమహేంద్రవరం (రూరల్ ) జనవరి 22 సూర్య న్యూస్:** పరిసర ప్రాంతాల్లో వరుసగా గొలుసు చోరీలకు పాల్పడ్డ బైక్ దొంగలను పట్టుకునేందుకు జాతీయ రహదారిపై పోలీసులు జల్లెడ పట్టారు. గురువారం ఇద్దరు యువకు లు బైక్ పై వచ్చి వరుసగా మహిళల మెడలో చైన్లను దొంగలించుకు పోవడంతో జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ పోలీస్ యంత్రాం గాన్ని అలర్ట్ చేశారు. అందులో భాగంగా కడియం మండలం వేమగిరి జంక్షన్ లో ఇన్స్పెక్టర్ ఏ. వెంకటేశ్వరరావు, ఎస్సై దుర్గాప్రసాద్ ఇతర పోలీసు సిబ్బంది ప్రతి బైకును ఆపి ముమ్మర తనిఖీలు చేపట్టారు. నెంబర్ ప్లేట్లు, రికార్డులు లేని బైకులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బైకులపై నెంబర్ బోర్డులు లేకపోవడం, ఉన్న వాటిపై ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మార్పులు చేయడం వంటి విషయాలపై కేసు నమోదు చేస్తామన్నారు. ఎందుకంటే నెంబర్ బోర్డులు సక్రమంగా కనపడకపోతే ఇటువంటి దొంగతనాలు ఇతర సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే అవకాశాలుంటాయని అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించి నెంబర్ ప్లేట్లను ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఉంచాలని సూచించారు.



## మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి

**నీకు దమ్ముంటే మా ఇంటి గేట్ టచ్ చేసి చూడు**

**నా మీద పోటీ చేసి గెలిచే దమ్ము నీకుందా..ఇదే నా సవాల్**

**తూర్పుగోదావరి /కోరుకొండ జనవరి 22సూర్య న్యూస్:** రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పై ఆరోపణలు చేసిన మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడిన బత్తుల వెంకటలక్ష్మి జక్కంపూడి రాజా ఆరోపణలు అన్నీ అవాస్తమని అవన్నీ బూటకపు కబుర్లు అని ఎద్దేవా చేసారు.అలాగే గత ప్రభుత్వ విధానాలు నచ్చక నేను నా ఎంపీటీసీ పదవికి రాజీనామా చేస్తే దానిని ఆమోదించకుండా అధికారులను భయభ్రాంతులకు గురిచేసి నా రాజీనామాను ఆమోదించకుండా మీ అధికారం చూపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నా రాజీనామాను ఆమోదించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేసారు.మమ్మల్ని విమర్శించడానికి మీకు వేరే విషయాలు దొరక్క ఎప్పుడూ నా ఎంపీటీసీ పదవి గురించి మాట్లాడుతున్నారు.మేము నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను కళ్ళు తెరిచి చూడండి మీరు 5 సంవత్సరాలలో చేయనిది మేము 8 నెలల కాలంలో చేసి చుపించాము ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తాం ఎటువంటి రాజకీయ చరిత్ర లేని మా మీద నువ్వు దారుణంగా చిత్తుగా ఓడిపోయావ్ అది మర్చిపోకు ఎంపీటీసీ భర్త పోటీ చేస్తేనే 35 వేల ఓట్ల తేడాతో ఓడిపోయావంటే నేను పోటీ చేస్తే 50 వేల ఓట్లతో ఓడిపోతావ్ ఈ సారి నేను నిలబడతాను నీకు దమ్ముంటే నా మీద గెలిచి చూపించు అంతే గాని తొందరపడి వాగ్దానాలు చేయకు ఎందుకంటే నువ్వు ఇచ్చిన మాట, వాగ్దానం మీద నిలబడే వ్యక్తివి కావు నువ్వు మొన్న మాటల్లో నేను రాజకీయం చేయలేదు అని చెప్పావ్ నువ్వు రాజకీయం చేయకుండానే బత్తుల బలరామకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మి పేర్ల మీద ఆరుగురు డమ్మీ అభ్యర్థులను నిలబెట్టావ్ వాళ్ళకి సుమారు 15 వేల ఓట్లు పడ్డాయ్ ఆ విధంగా చూసుకుంటే నువ్వు 50 వేల ఓట్ల తేడాతో ఓడిపోయావ్ అది మర్చిపోకు ఎన్నికల సమయంలో జగన మోహన్ రెడ్డి రెండు చోట్లకు మాత్రమే ప్రచారానికి వెళ్లారు.ఒకరి పిఠాపురం, రెండు రాజానగరం.నువ్వు ఓడిపోతావ్ అని తెలిసి జగన్ మోహన్ రెడ్డి కాళ్ళ మీద పడితే ప్రచారానికి వచ్చాడు ఆయన నీకు ఏదైనా చేయాలనిపిస్తే గ్రామాల్లో సమస్యలపై పోరాడు.ఆనాడు మా గ్రామంలో కరెంటు స్థంబాలు వేయమంటే వేయలేదు.. పదవిలో ఉండి కూడా కరెంటు స్థంబాలు వేయించుకోలేని ఈ పదవి ఎందుకు అని నేను నా ఎంపీటీసీ పదవికి రాజీనామా చేశాను ఆ రోజు నువ్వు మాట్లాడిన మాటలు మర్చిపోయావేమో అమ్మని తిరగనివ్వట్లేదు..ఆడవాళ్ళకి ఎందుకమ్మా రాజకీయాలు అని అన్నావ్ ఆ మాట నువ్వు అన్నావో లేదో ప్రమాణం చేసి చెప్పు ప్రెసిడెంట్ లు, ఎంపీటీసీలు అలా ఉంటారంతే రాజ్యాధికారం మొత్తం మాదే అన్నావ్ మీ ప్రెసిడెంట్ లను ఒకసారి అడగండి అభివృద్ధి అంటే ఏంటో ఇటీవల గ్రామాల్లోకి వెళ్ళినపుడు ప్రెసిడెంట్ లు అందరూ ఒకటే మాట చెప్తున్నారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దయ వల్ల , మీ దయవల్ల నిధులు ఉంటున్నాయి.ఇది వరకు నిధులు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొనేవాళ్ళం ప్రస్తుతం నిధులతో గ్రామాల్లో సమస్యలను పరిష్కరించడానికి మాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్తున్నారు.మూడు సంవత్సరాలు మేము దరిద్రపు పాలనను చూసాము మాకు ఒక సంవత్సర కాలం మాత్రమే మాకు పదవి ఉంది ఇంకొంత కాలం ఉంటే బాగున్ను అని మీ నాయకులే మాకు ధన్యవాదాలు చెప్పారంటే చూడు మీ పరిపాలన ఎలా ఉండేదో ఎప్పుడూ హత్య రాజకీయాలు చేయాలనీ చూడకు ఎంత మందిని చంపుతావ్ నువ్వు మా వెనకాల పవన్ కళ్యాణ్ ఉన్నారు, మా జనసైనికులు ఉన్నారు.నీకు దమ్ముంటే మా ఇంటి గేట్ టచ్ చేసి చూడు.. నీకు దమ్ముంటే నా మీద పోటీ చేసి గెలిచి చూపించు ఇదే నా సవాల్ బత్తుల వెంకటలక్ష్మి వక్కంటతో తెలియజేశారు.



# అస్పిరేషనల్ బ్లాక్స్‌లో కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ సాధించడానికి కృషి చేయాలి

**నీతి అయోగ్ అడిషనల్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ .మహేంద్ర కుమార్**

**కర్నూలు జనవరి 22 సూర్య న్యూస్** ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీతి అయోగ్ అడిషనల్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ .మహేంద్ర కుమార్ జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాల పై సమీక్షించి పలు సూచనలు చేశారు. బుధవారం మధ్యాహ్నం నీతి ఆయోగ్ నీతి అయోగ్ అడిషనల్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ .మహేంద్ర కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కర్నూలు జిల్లాలోని మూడు అస్పిరేషన్ బ్లాకులు అయిన హొలగుంద, చిప్పగిరి, మద్దికేర ల లో జరుగుచున్న అభివృద్ధి పనులకు సంబంధించిన కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్ మ్యాపింగ్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తగు సూచనలు చేశారు. ఆకాంక్ష హార్ట్ కార్యక్రమాలపై పూర్తి వారాంతపు కార్యక్రమాన్నిరూపొందించుకోవాలని, రూపొందించుకున్న కార్యక్రమాన్ని అనుసరించి ప్రగతిని సాధించాలని సూచించారు.నీతి ఆయోగ్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లాలోని హొలగుంద ,మద్దికేర ,చిప్పగిరి ( ఆస్పిరేషనల్ బ్లాక్స్ ) మండలాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా , జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఇన్చార్జ్ సి పి ఓ భారతి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మల, డి ఆర్ డి ఏ పి.డి నాగశివలీల డిఎం %డ% హెచ్ ఓ శాంతి లత , సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ , డి .ఈ. ఆర్డబ్ల్యూఎస్ , అస్పిరేషనల్ బ్లాక్ కోఆర్డినేటర్స్ మరియు సంబంధిత అధికారులు హాజరయ్యారు.

